THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 00135 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

కోయలి కర్మాగారంనుండి శుద్ధి అయిన తొలికిత్తా నూనె సరఫరా

బరోడా, అక్టోబరు 26

గుజరాత్‌లోని కోయలి నూనెశుద్ధి కర్మాగారములో ఉత్పత్తి అయిన తొలికిత్తా 50 టన్నుల డీజెల్ ఆయిల్ ఈవేళ దీపావళి సందర్భముగా బరోడా, అహ్మదాబాద్‌లకు సరఫరా చేయబడ్డాయి. గత అక్టోబర్ 11న ఈనూనె శుద్ధి కర్మాగారం తొలివళ్ళ ప్రారంభోత్సవం జరుపబడింది. ఇందులో 8 మిలియన్ టన్నుల నూనె శుద్ధి అవుతుంది.

ప్రభుత్వకార్యాలయాల పనివేళలసవరణ

రెండో శనివారాల సెలవులు రద్దు

హైదరాబాద్, అక్టోబరు 26

ఇకనుండి ప్రతినెలా రెండో శనివారము ప్రభుత్వకార్యాలయాలకు సెలవు ఉండదు. ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు కూడా ఉదయము 10-30 నుండి సాయంత్రము 5 గంటల వరకూ ఉండేట్లు సవరించబడ్డాయి. మధ్యాహ్నము 1 నుండి 3 గంటల లోపున అరగంట భోజన విరామం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమల్లోకి వచ్చాయి.

సంపుటి: 18 సంచిక: 280 ** హైద్రాబాద్, బుధవారం, 27-10-1965 ** 4 పేజీలు :7 పైసలు

శత్రుభావం విడనాడకుంటే చైనా సర్వమూ కోల్పోగలదు

హైదరాబాదు జిల్లాకలెక్టరుకార్యాలయంలో 24వ తేదీన జరిగిన సమావేశంలో నగర అతివృష్టిబాధితులకు రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సహాయతాదనం అందజేసినప్పటి చిత్రం

సమితిసమావేశంనుండి భారత ప్రతినిధివర్గం వాకౌట్

కాశ్మీరు ఆంతరంగిక విషయప్రస్తావనకు నిరసనగా

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 26

భారతశాలమానం ప్రకారము మంగళవారం తెల్లవారుఝామున గం. 2-30కి లక్షద్రతాసమితి సమావేశం జరిగింది. ఈసమావేశం జరగాలని పాకిస్తాన్ కోరినటు, కాశ్మీరు ఆంతరంగిక వ్యవహారాలు చర్చించితే, సమావేశంలో పాల్గొనమని భారత ప్రతినిధివర్గం స్పష్టంచేయటం పాఠకులు ఎరిగినదే.

ఎజండాపైవచ్చిన వివాదంవల్ల సమావేశం జరగటం కొంతెం ఆలస్యమయింది. సమావేశానికి ముందు, భద్రతాసమితి అధ్యక్షులు రష్యా, అమెరికా ప్రతినిధులతోనూ, కార్యదర్శి ఉథాంట్‌తోనూ సంప్రదింపులు జరిపారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగుకూడా రష్యా, అమెరికా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు.

సైన్యాల ఉపసంహరణ, కాల్పుల విరమణ అమలు అన్న రెండు విషయాలకుమాత్రమే చివరకు ఎజెండాలో చేర్చారు.

సమావేశంలో, పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో ప్రసంగిస్తూ, అగ్నేయ ఆసియాలో శాంతి కాపాడబడుతుందా లేదా అన్న పరిస్థితి ఏర్పడిందనీ, కాశ్మీరు సమస్యపై సమితి కట్టుబాట్లకు వ్యవహరించాలని అన్నారు. కాల్పులవిరమణతప్ప, మరే విషయాన్ని సమితి సమావేశములో చర్చించినా, అట్టి సమావేశములో పాల్గొనబోమని భారతదేశం చెప్పటం చూస్తే, సెప్టెంబర్ 20న సమితి ఆమోదించిన తీర్మానంపై వారికి ఎంత వ్యతిరేకభావమున్నదో స్పష్టమవుతున్నదనికూడా వీరు అరోపించారు. కాశ్మీరు సమస్యా పరిష్కారాన్ని సంఘర్షణను అంతం చేయటాన్ని విదేయులాదనార్రు. కాల్పుల విరమణ తీర్మానం జరిగి చాలకాలమయినా, సమస్య పరిష్కారం కాకుండా ఒకపార్టీ అడ్డుపడుతున్నదని ఆరోపించారు.

సమస్యాపరిష్కారం అని భుట్టో ఉపన్యసించగానే భారతప్రతినిధి శ్రీ స్వరణ్ సింగ్ తమ యొక్క అభ్యంతరాన్ని వ్యక్తపరిచారు. వెంటనే అధ్యక్షులు పాకిస్తాన్ సమస్యను ప్రస్తావించరాదని సూచించారు.

శ్రీ స్వరణ్ సింగ్ నిరసన

కాశ్మీరులో భారతప్రభుత్వం దమనకాండను సాగిస్తున్నదని భుట్టో ఆరోపించగానే శ్రీ స్వరణ్ సింగు లేచి ఆంతరంగిక విషయాల ప్రస్తావన సమావేశంలో రాకుండా ఆధ్యక్షులు చూడకపోతే, తాము సభను వీడిపోతామని ప్రకటించారు సమావేశం నుండి భారతప్రతినిధివర్గం వాకవుట్ చేస్తుందనే సూచన కనుపించగానే సమావేశాన్ని విశ్రాంతి కొరకు కొంతెంసేపు వాయిదా వేశారు. కాని తిరిగి సమావేశం ప్రారంభమయిన తర్వాత భుట్టో ప్రసంగం అదే ధోరణిలో సాగటంచేత సభాధ్యక్షులు వాదించినా వినకుండా, భారత ప్రతినిధివర్గం సభను వీడిపోయింది. మామీ సభాధ్యక్షులతో సంబంధంలేదని ప్రతినిధివర్గసభ్యులొకరు అన్నారు

భారత ప్రతినిధివర్గం సభను వీడిపోయినతర్వాతకూడా భుట్టో ప్రసంగం అదే ధోరణిలో సాగింది. కాశ్మీర్‌లోని దారుణ స్థితిగతులను తెలుసుకొనుటకు ఐక్యరాజ్యసమితి ఒక పరిశీలక బృందాన్ని పంపాలని భుట్టో సూచించారు.

ఆసియా, ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సమావేశం

అల్జీర్సు, అక్టో 26

చైనా వ్యతిరేకించినా ఆసియా, ఆఫ్రికా రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం వచ్చే గురువారం జరుగుతుందని అల్జీరియా వార్తా సంస్థ ప్రకటించింది.

చైనా-ఇండియా వివాదానికి మూలం టిబెట్

టిబెట్ రాజకీయ సమస్యను సమితి చర్చించాలని దలైలామా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ఐక్యరాజ్యసమితి టిబెట్ ప్రశ్నను పరిశీలించేటప్పుడు టిబెట్‌కు సంబంధించిన రాజకీయ సమస్యను ప్రత్యేకించి పేర్కొని తీర్మానం చేయగలదనే తాను ఆశిస్తున్నానని నేడు ఇక్కడ దలైలామా వెల్లడించారు.

మొదటినుండికూడా టిబెట్ సమస్య రాజకీయ సమస్యగానేవుంటూ వచ్చిందని, ఈ రాజకీయ ప్రత్యేకతను గమనించి సమితిసభ్యులు భారతదేశంతోపాటు సమితిలో టిబెట్ రాజకీయ సమస్యను పేర్కొనే ప్రత్యేక తీర్మానాన్ని బలపర్చగలరనే దలైలామా విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

వాలుగురోజులపాటు ఢిల్లీని సందర్శించేనిమిత్తం శనివారం ఇక్కడికి వచ్చిన దలైలామా పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగించారు. రేపు ఆయన ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకోనున్నారు.

టిబెట్ ప్రశ్నను సమితి ఎజెండాలో చేర్చి దానిగురించి చర్చించాలని ఫిలిప్పైన్స్, ఎల్ సాల్వడార్, నికరాగ్వా దేశాలు ప్రతిపాదించాయి. ఎప్పటిమాదిరిగానే చైనా టిబెట్ ప్రశ్నను మరుగుపర్చి ప్రస్తావించాన్ని మత్యపరచాలని ప్రయత్నించిందని దలైలామా చెప్పారు.

1959లో సమితిలో టిబెటును గురించి చర్చ జరిగినపుడు టిబెటులో మానవ హక్కులగురించి ప్రస్తావించి సమితి ఆందోళనపడిందని, ఆసమస్యకు సంబంధించిన మరో తీర్మానములో టిబెటుప్రజల స్వయం నిర్ణయం హక్కునుకూడా పరిశీలించారని దలైలామా జ్ఞాపకం చేశారు.

సమితిలో టిబెట్‌సమస్య చర్చకు వచ్చినపుడు మీరు పెడతారా అని విలేఖరులు దలైలామాకు ప్రశ్నించారు. అచర్చ సందర్భంలో తాను వుండడం అవసరమని సమితి సభ్యులు భావిస్తే తాను తప్పక వెళ్ళగలనని దలైలామా జవాబిచ్చారు.

ఆగ్నేయాశియా దేశాల పర్యటన

మరోప్రశ్నకు సమాధానమిస్తూ తాను ఆగ్నేయాశియా దేశాలలో పర్యటించాలని వాంఛిస్తున్నానని, ఆదేశాలలో టిబెట్‌గురించి వాస్తవాన్ని తాను వివరిస్తే ఆ ప్రాంతాల ప్రజలు తప్పక వినగలరని దలైలామా అన్నారు.

ఐక్యరాజ్యసమితి టిబెట్ సమస్యను చర్చించకముందే దలైలామా సమితిని దర్శించాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించినపుడు తనకు ప్రస్తుతం అలాంటి కార్యక్రమం ఏదీలేదని ఆయన చెప్పారు.

దలైలామా తమపర్యటన కార్యక్రమంలో జపాన్‌కుకూడా చేరుకొన్నారా అని ఒక జపాన్ విలేఖరి ప్రశ్నించాడు. తనకు జపాన్ పట్ల అమితమైన గౌరవం వుందనీ, ఆదేశంలో సంప్రదాయాన్ని-నూతన ప్రగతిని మేళవించి ప్రజలు జీవిస్తున్నారనీ, అయితే మరి జపాన్‌లో కొత్తతరంవారు ఈ మేళవింపును కొనసాగిస్తారా అని దలైలామా ఎదురుప్రశ్న వేశారు.

బౌద్ధ మతానుయాయి దేశాల పర్యటన

బర్మా, థాయిలాండ్ దేశాలు కూడా మొదటినుండి కూడా బౌద్ధ మతంలోని మహాయాన సంప్రదాయాన్ని పాటిస్తున్నవని, ఆ దేశాలలో కూడా తాను పర్యటించాలని కోరుకున్నానని దలైలామా వెల్లడించారు ఆగ్నేయాసియా దేశాలలోని బౌద్ధ మతం ప్రపంచ మానవాళి ధర్మ సందేశాన్ని ప్రధానంచేసే శాంతియక్త ప్రగతికృషిచేయగలవనే తాను విశ్వసిస్తున్నానని వారు చెప్పారు.

చైనా-భారత పోరాటానికి మూలం టిబెట్

టిబెట్ పూర్వంలాగానే వుండిపోయి వుంటే, భారత్-చైనాలమధ్య సంఘర్షణకు అసలు తావుండేదికాదని-దలైలామా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

చైనా పాకిస్తాన్‌కు ఇస్తున్నమద్దతు గురించి వ్యాఖ్యానించవలసిందని దలైలామాను కోరినపుడు, ఈ అంశం గురించి తాను ఎక్కువగా చెప్పేది ఏమీ లేదని, తాను యుద్ధాన్ని శాంతమరేలాంటి హింసను శాని మొదటినుండి వ్యతిరేకిస్తున్నవాడినని ఆయన వక్కాణించారు.

సమితిలో చైనాకు సభ్యత్వం

ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వము ఇచ్చే ప్రశ్నను గురించి ప్రశ్నించినపుడు, పెకింగ్‌వర్గాల విధానాలు ఏవైన 70 కోట్ల చైనీస్ ప్రజల హక్కును నిస్సందేహముగా కష్టమనిదలైలామాసమాధానముచెప్పారు

ఏమైనా సమితిలో చైనాప్రాతినిధ్యం సమసం పక్షులపైననే ఆధారపడి ఉందని ఆయన స్పష్టీకరించారు,

టిబెట్ సమస్యను పరిష్కరించే పక్షములోనే చైనాకు సమితిలో సభ్యత్వము ఇవ్వాలనే వరకు విధించవచ్చా అని ప్రశ్నించినపుడు, ఆ అంశముపట్ల తనకు వ్యక్తిగత అభిప్రాయములేదని, సమితిసభ్యులే ఆ అంశాన్ని చక్కగాపిర్ణయించగలరనిదలైలామావిశదపరచారు

టిబెట్‌లో ప్రస్తుతపరిస్థితి

గత కొన్ని మాసాలనుండి చైనా-టిబెట్‌లో దమన నీతిని అనుసరిస్తూవుంది. ఇటీవల పంచన్ లామాను తొలిగించిన అంశం తదమననీతికి ఒక నిదర్శనము అదేవిధంగా టిబెట్ ప్రజలపట్ల ప్రత్యేకాభిమానం చూపినవారిని కూడా చైనా వదిలిపెట్టలేదు. టిబెటుపై చైనా దాడి జరగక పూర్వం లిగేడియర్ జనరల్ సుకెంద్రో నిర్వహిస్తున్న అధికారప్రతినిధిగా ఈ హెచ్చరిక నేడు వెల్లడించబడింది. ఇండోనీషియాపట్ల శత్రుత్వం కొనసాగిస్తే చైనా సర్వమూ కోల్పోతుందని ఆ ప్రతిక హెచ్చరించింది. చైనాలో అర్థికమైన అన్ని సంబంధాలనూ వదులుకొని అంతర్జాతీయరంగంలో చైనాను ఏకాకిగా వదలవలసి రాగలదనికూడా ఇండోనీషియా సైనికప్రతిక నేటిప్రకటనలో తెలిపింది.

ఇండోనీషియా రక్షణమంత్రి జనరల్ నసూషన్ నేడు మరో ప్రకటన చేస్తూ విప్లవవాదుల్ని తుడిచిపెట్టాలగ లేకపోతే మళ్ళీ వారు విప్లవం తేనిలరని హెచ్చరిక చేశాడు.

పెకింగ్‌కు ఇండోనీషియా సైన్యం హెచ్చరిక

వైఖరి మారకపోతే చైనీయుల ఆస్తుల్ని స్వాధీనపరుచుకొని వారినివెళ్లగొడతామనివెల్లడి

జకార్తా, అక్టోబరు 26

ఇండోనీషియాలో కమ్యూనిస్టులు సాగించిన సెప్టెంబరు 30విప్లవాన్ని ఇంకా చైనా బలపరచే విధానాన్నే కొనసాగిస్తూ ఇండోనీషియాపట్ల శత్రుభావాన్ని చూపేట్లయితే ఇండోనీషియాలోనిచైనీయుల ఆస్తుల్ని స్వాధీనపరచుకొనిచైనీయుల్ని వెళ్ళగొడతామని ఇండోనీషియా సైన్యంనేడుచైనాకు హెచ్చరిక జారీచేసింది

నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైన తన స్నేహితుడు పుంటోసోక్-వాంగ్యాల్‌ను టిబెట్ ప్రజల గురించి వాదించిన ఫలితంగా కాల్చివేశారని దలైలామా వెల్లడించారు.

1956లో టిబెట్ స్వయంనిర్ణయం హక్కుగలదేశమనే విషయాన్ని స్పష్టపరచడానికి ఏర్పడిన ప్రత్యేకకమిటీలో బాంగ్యాల్‌ను కన్వీనర్‌గా నియమించారు

టిబెట్‌లో ఖంపాల ఉద్యమం గురించి వివరిస్తూ దేశం మొత్తంలో ఖంపాలు విజృంభిస్తున్నారని, కొన్నిచోట్ల చైనా ప్రజలను స్థానిక టిబెటన్ లకంటె ఎక్కువ సంఖ్యలో వుంచాలని చైనీస్ ప్రజలను అ ప్రాంతాల్లో నివసించేట్లేస్తున్నారని, అయినా ఖంపాలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారని దలైలామా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ఖంపాలకు ఇతర దేశాలనుండి ఆయుధ సహాయం అవసరంలేదని దానికంటే ముఖ్యం ఆర్థిక సహాయమని ఆయన స్పష్టపర్చారు.

(వివరాలకు చూడుడు)

వర్షాభావంవల్ల రాష్ట్రంలో ఏర్పడిన కాటక పరిస్థితులు

మంత్రిమండలి పరిశీలన

హైదరాబాద్, అక్టోబరు 26

ఈసంవత్సరం వర్షాభావంవల్ల రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో ఏర్పడిన కాటకపరిస్థితులను నేడు సమావేశమైన మంత్రిమండలి చర్చించినది.

జిల్లాకలెక్టర్లనుండి పంటల పరిస్థితిపై అందిన సమాచారాన్నిబట్టి చిత్తూరు జిల్లా పంటలు వర్షాలు లేక పూర్తిగా దెబ్బతిన్నాయి. విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాల పరిస్థితి అంత ఆధ్వాన్నంగా లేదు.

నవంబర్ నెలాఖరులో ఈ జిల్లాల ముఖ్యమంత్రి ఇరిగేషన్ వ్యవసాయ శాఖల మంత్రి పర్యటించి స్థాయముగా అక్కడి పరిస్థితుల తెలుసుకోవాలని మంత్రిమండలి నిర్ణయించింది. కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాలకోసమేకాకుండా హైదరాబాద్ జిల్లా కొన్ని భాగాలలోను వరి నాట్లు కొంత ఆలస్యంగా జరిగినా పంటలు బాగానే ఉన్నాయని తెలుస్తున్నది. రాయలసీమలోని ఇతర జిల్లాల పరిస్థితిపై ఇంకా ప్రభుత్వానికి సమాచారం అందలేదు.

అధికాహారోత్పత్తి సాధనకుతమధ్య విజయవాడ హైదరాబాద్‌లలో జరిగిన రెండు సెమినార్‌లలో రూపొందించిన సిఫారసుల పరిశీలనకు నవంబర్ 1, 2 తేదీలలో అసెంబ్లీ హాలులో జరిపేసమావేశానికి ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ప్రముఖఅధికారులను ఆహ్వానించగలదు.

విద్యుచ్ఛక్తిసరఫరా కూరగాయల హెచ్చుగా పండించడం గూర్చి ఆయా జిల్లాల పరిస్థితులు తెలుసుకొనడానికి జిల్లా పరిషత్తు చైర్మన్‌లు ఆహ్వానించబడుతారు.

మారుటానియాతో భారత రాయబారసంబంధాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26

మారుటానియా ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రభుత్వంతో రాయబార సంబంధాలేర్పరచుకోడానికి భారతప్రభుత్వము నిర్ణయించింది. సెనెగల్‌లోని భారత రాయబారి అలిద్‌హసన్ స్వయాన్ మారుటానియాలోకూడా రాయబారిగా వ్యవహరిస్తారు.

తొలిసారిగా ఉథాంట్ చర్యలపై రష్యా విమర్శ

పరిశీలక బృంద నియామకం భద్రతాసమితి మాత్రమే చేయాలని వివరణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 23

భారత పాకిస్తాన్ సరిహద్దుల్లో శాంతిభద్రతలే బాధ్యతను నిర్వహించే పరిశీలకుల్లో, ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్, సమితి భద్రతా మండలి ఆదేశాలను ఉల్లంఘించారని భద్రతాసమితి సమావేశంలో సోవియట్ ప్రతినిధి అన్నారు అన్నిరాజ్యాల మెప్పును పొందటానికి కృషిచేస్తూవచ్చిన ఉథాంట్ చివరకు సోవియట్ ఆరోపణకు గురయినారు. ఉథాంట్ చర్యలను రష్యా విమర్శించటము ఇదే ప్రథమము.

సమితి పరిశీలకులను నియమించే హక్కు భద్రతాసమితికి మాత్రమే ఉన్నదనీ, సమితికార్యదర్శి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, నిర్వహణ నిబేధరలను మాత్రమే సమితి సమర్పిస్తున్నదని సోవియట్ ప్రతినిధి అన్నారు.

కాశ్మీర్ వెలుపల, భారత-పాకిస్తాన్ సరిహద్దులలో కాల్పులవిరమణ పర్యవేక్షణకు "యూనిఫాం" ధారి పరిశీలక బృందాన్ని కార్యదర్శి నియమించటాన్ని ఉద్దేశించి నేను విమర్శించారు.

వెంటనే అమెరికా ప్రతినిధి గోల్డ్‌బెర్గు లేచి, కార్యదర్శి చర్యలను బలపరచుతూ ప్రసంగించారు పరిశీలక బృంద నియామకంలోనూ, ఆబృందం వెంటనే కార్యక్రమాలకి ఉపక్రమించటములోనూ, కార్యదర్శి చొరవ చూపారనీ, ఇందుకు వారిని అభినందించాలనీ గోల్డుబెర్గు అన్నారు.

ఫజిల్కా పోలీసుస్టేషన్ సిబ్బంది సస్పెన్షన్

పాక్ దాడి సందర్భముగా

ఫిరోజ్‌పూర్, అక్టోబర్ 26

ఫజిల్కా రంగములో పాకిస్తాన్ దాడి జరిగినప్పుడు ఘోరమైన నిర్లక్ష్యముతో వ్యవహరించినందుకుగాను ఫిరోజ్‌పూర్ డిప్యూటీ కమిషనర్ శ్రీ కుప్‌సింగ్ తిర్కీ ఫజిల్కా పోలీసు స్టేషన్‌లోని పూర్తి పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేశారు.

తూర్పు బెంగాల్ విప్లవసమితి సభ్యుల అరెస్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

స్వతంత్ర తూర్పు బెంగాల్ విప్లవ సమితి సభ్యులు 24 మందిని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసినదని తెలుస్తున్నది.

ఈ సభ్యులు కుష్టియా లోని ఒక ప్లీడర్ ఇంట గతవారం సమావేశమైనప్పుడు అరెస్టు చేయబడినారట. స్టూడెంట్స్‌లీగ్ కార్యకర్తలు 18 మందినిగూడా తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టుచేసింది ఢాకాలోని రాజకీయ కార్యకర్తలు చాలామంది తప్పించుకొని తిరుగుతున్నారు. .....

శాసనసభ శీతాకాల సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 26

నవంబరు 8వ తేదీ 4వ వారములో రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశము ప్రారంభము కాగలదని తెలుస్తున్నది.

16 గురు పాక్ సైనికుల 'దీపావళిబలి'

జమ్మూ-కాశ్మీర్‌లో యుద్ధ విరమణ ఉల్లంఘనలు ముమ్మరించిన ఫలితం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

జమ్మూ - కాశ్మీరులోని పూంచ్, మెంధార్ రంగాలలో పాకిస్తాన్ సేనలు యుద్ధవిరమణ రేఖ దాటివచ్చి స్థావరాలు ఏర్పాటు చేసుకోడానికి ప్రయత్నించగా ఈనెల 23, 24 తేదీలలో జరిగిన సంఘర్షణలో 12 మంది పాకిస్తానీ సైనికులు చనిపోయారు, మరో ఇద్దరు గాయపడ్డారు.

నిన్న అందిన వార్తల ప్రకారము తెరన్, అఖ్నూర్ రంగాలలో జరిగిన ఘర్షణలో నలుగురు పాక్ సైనికులు చనిపోయినట్లు తెలిసింది.

తెరన్, టిట్వాల్, ఉరీరంగాలలో మన స్థావరాలమీద పాక్ కాల్పులు సాగుతున్నప్పే నేడుకూడా వార్తలు చేరాయి. అఖ్నూర్ రంగములో పాకిస్తానీ సేనలు బలాన్నికూడదీసుకొని బల్విందర్ పంతెనకు సమీపముగా కదులుతున్నట్లు తెలియవచ్చింది.

గత రెండు దినాలలో జమ్మూ-కాశ్మీర్ రంగములో పాకిస్తానీ సేనలు 10 సార్లు యుద్ధవిరమణను ఉల్లంఘించాయి. సమితి పరిశీలకులకు ఈ విషయము ఫిర్యాదు చేయబడింది.

గత 24 గంటలలో లాహోర్-సియాల్‌కోట్ రంగాలలో పాక్ ఉల్లంఘనలు 18 సార్లు జరిగాయి.

.....

ఆఫ్రేషియా సభ వాయిదా

పడాలని సింహళం వైఖరి

కొలంబో, అక్టోబర్ 26

ఆఫ్రేషియా శిఖరాగ్ర సభను వాయిదా వేయాలని సింహళ ప్రభుత్వము ఆఫ్రికా విదేశాంగ మంత్రులకు తెలిపినట్లు సింహళ "డైలీ న్యూస్" పత్రిక ప్రచురించింది. ఇందుకు కారణము మాత్రము ఆ పత్రిక స్పష్టముగా వ్రాయలేదు ఆఫ్రేషియా రాజ్యాల్లో ఈసభ జరిగే సమయాన్ని గురించి సింహళీ ప్రభుత్వము లేకపోవడము సింహళము వైఖరికి కారణమన్నట్లు ఆ పత్రిక సూచించింది.

ప్రకటన

దిగువ నుదాహరించిన కేంద్రములలో

28-10-1965 న

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

బ్రాంచీలు తెరువబడును.

1. నరసంపేట్ (జిల్లా వరంగల్, ఆంధ్రప్రదేశ్)
2. యల్లారెడ్డి (జిల్లా నిజామాబాద్, ఆంధ్రప్రదేశ్)
3. చిటాపూర్ (జిల్లా గుల్బర్గా, మైసూరురాష్ట్రం)

పి. సీతాపతిరావు

హైదరాబాద్. జనరల్ మేనేజర్

పాతినిధ్యంలేని ప్రాంతాలలో స్టాకిస్టులు కావలెను.

హైద్రాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణ కొరకు



శ్రీ రాజ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణ వ్యాధులు, నెత్తురు తెరిపోవుట, లోదకాట్లు, బుళోదర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్రవ్యాధి, మొలలు మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు నవంబర్ 1వ తేదీ సా॥ 7-30 నుండి 1.00 గం. మరియు 4-00 నుండి 7-00 గం॥ వరకు. నవంబర్ 2వ తేదీ: ఉ॥ 7-30 నుండి 1-00 గం॥ సా॥ 4-00 నుండి 7-00 వరకు శాత్‌మహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్ (ఫోన్: 85591)

వరంగల్ నవంబర్ 8 వ తేదీ: ఉ॥ 7-30 నుండి సా॥ 4-00గం॥ వరకు హోటల్ నట్‌రాజ్ బోర్డింగ్, లాడ్జింగ్, రాష్ట్ర స్టేషన్‌రోడ్. (ఫోన్: 262)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు, విమానములో ప్రయాణం చేయుదురు.

KALPA PHARMACY,
Navratna Chowk,
Adarsh Nagar,
JULLUNDUR CITY,
(East Punjab)

సెంట్రల్ రైల్వే

టైమ్ టేబిల్స్ మార్పు

సెంట్రల్ రైల్వే టైమ్ టేబిల్స్ 1-4-1966 నుండి తిరిగిమార్చబడును రైళ్ళవేళలలోను జంక్షన్ స్టేషన్ల వద్ద కనెక్షన్స్‌లోను మార్పులకొరకై ప్రజలనుండి సలహాలు కోరబడుచున్నవి. పరిశీలనకై తగినన్ని కారణములను సలహాలెంట జతపరుచవలెనని కోరబడినది. అట్టి సలహాలను చీఫ్ అపరేటింగ్ సూపరింటెండెంటు సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. మరియు డివిజన్‌కు సంబంధించిన డివిజనల్ సూపరింటెండెంట్‌కు 20-11-65 వరకు అందజేయవలెను. ఉత్తరము/కవర్లపైన "టైం టేబిల్ సలహాలు" అని పేర్కొనవలెను.

నిర్మల్‌హైదరాబాద్ ప్రాంతంలోని స్థానిక రైళ్ళకు సంబంధించిన సలహాలు డివిజనల్ సూపరింటెండెంట్ నిర్మల్‌హైదరాబాద్ అడ్రసుకు పంపవలెను.

ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, అక్టోబరు 26

ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షలు రాబోవు ఫిబ్రవరి 1966 లో జరుగును. అట్టిపరీక్షలలో పాల్గొను అభ్యర్థులకై ఉన్నతపాఠశాలలో ప్రవేశ, ప్రాథమిక తరగతులు సాయంత్రము 5గం. నుండి 8గం. వరకు నిర్వహింపబడును. చేరదలచిన అభ్యర్థులు 5వ సంవత్సరం 65 వరకు శ్రీ ఎం. రంగకృష్ణమాచార్యులుగారితో సంప్రదించవలయునని అ. సా. వ. జోగిపేట శాఖ కార్యదర్శిగారు తెలుపుచున్నారు

....

బ్రహ్మపుత్రానదిపై రేవు నిర్మాణం

గౌహతి, అక్టోబరు 26

గోల్పారా జిల్లాలో జోగిమోపా వద్ద బ్రహ్మపుత్రానదిపై ఒడ్డు నదిరేవును నిర్మించడానికి భారత ప్రభుత్వము ముందుకు ఇచ్చింది. అస్సాం రాష్ట్ర భూమధ్య జలమార్గాల రవాణా వ్యవహారాల డైరెక్టర్ కె. కె. గోస్వామి ఈ సమాచారాన్ని విలేఖరులకు తెలిపారు ఈరేవు నిర్మాణానికై ప్రస్తుతానికి రు. 1కోటి 60 లక్షలు మంజూరీ చేయడమైంది.

బాంధవ విశ్వావసు సం॥
కార్తిక శుద్ధ తదియ
రా 6-1 అనూరాధ రా 8-20
రాత్రి 12-15 మొ: 1-57 వరకు
[శాలివాహనశకము: 5-8-1887]
27-10-1965 బుధవారం

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 అక్టోబరు 1965 బుధవారం

కరువు, కాటక పరిస్థితి

—o—

రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలోని జిల్లాలయందు ప్రబలుచున్న కరువు, కాటక పరిస్థితులను గురించి యీ నెల 26 వ తేదీన సమావేశమగుచున్న రాష్ట్ర మంత్రివర్గం ఆలోచించగలదని మొన్న హైదరాబాద్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డిగారు వెల్లడించినారు. ఈ ప్రాంతాలలోని జిల్లాల యందలి కలెక్టర్ల నుండి అందిన నివేదికల దృష్ట్యా కరువు, కాటకాలని వారణ చర్యలను గురించి రాష్ట్ర మంత్రివర్గం ఒక నిర్ణయాన్ని తీసుకొనే సూచనలు గూడా ఉన్నవని రెవిన్యూ శాఖామంత్రి తెలిపినారు. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలయందలి చాలజిల్లాలలో వేరుసెనగ తదితర పంటలకు కలిగిన నష్టం పట్ల రెవిన్యూ శాఖామంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఆందోళన ప్రకటించినారు.

మన రాష్ట్రంలోని తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలయందు అనగా రాష్ట్రంలోని అత్యధికమైన ప్రాంతంలో ప్రబలుచున్న కరువు, కాటకాలను గూర్చి రెవిన్యూ శాఖామంత్రి వెల్లడించిన అభిప్రాయాలు నిజంగానే మిక్కిలి ఆందోళనకరమైనవి; చాలరోజులు నుండి యీ పరిస్థితులు యీ ప్రాంతాలయందలి ప్రజలకు భయాందోళనలను కలిగించుచున్నవి. సకాలములో వర్షము కురియక, వర్షాభావము చేత, కురిసినప్పుడు తీవ్రముగా కురిసి యీ సంవత్సరము యీ ప్రాంతాలలోని పంటలకు పెద్ద దెబ్బ తగిలినది. ఈ దెబ్బ నుండి యీ రెండు ప్రాంతాలలోని సామాన్య ప్రజలు కోలుకోవడము క్లిష్టమైన విషయమే. తిండి తిప్పలుతోపాటు యీ కరువు కాటకాలవలన మరికొన్ని విషమ సమస్యలు గూడా తలయెత్తగలవు.

ఈ కరువు, కాటకాలను యెదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము నుండి సహాయము అర్థించినదని, రాష్ట్ర ప్రభుత్వము తన నివారణ నిధి నుండి యిదివరకే భారీ డబ్బు ఖర్చు చేసినదని, యీ సంవత్సరానికి యిక మిగిలి ఉన్నది 60 లక్షల రూపాయలు మాత్రమేనని రెవిన్యూ శాఖా మంత్రి వివరించినారు. పది యేడుమైనప్పటికిని తెలంగాణా, రాయలసీమలలోని కాటకము, కరువు పరిస్థితి తీవ్రరూపము ధరించకుండా రాష్ట్ర ప్రభుత్వము సత్వరముగా గట్టి చర్యలను తీసుకొనవలసి యుండును. ఈ ప్రాంతాలలోని ప్రజలకు ఆహార ధాన్యాలను సరసమైన ధరకు సరఫరా చేయడమేగాక తాత్కాలికముగా తకావీ, కిస్తు, లెవీ తదితరమైన వసూళ్ళను నిలుపుదల చేయడము సమంజసముగా నుండగలదు. ఇందుకు తోడుగా యీ ప్రాంతాలలోని రైతులకు అరువు పద్ధతి మీద నీటి ఇంజన్లను వ్యవసాయపు పనిముట్లను, ఎరువులను, మేలు రకపు విత్తనాలు మొదలైనవాటిని శీఘ్రముగా అందించవలసి యుండును. ఇవన్నీ తాత్కాలిక ఉపశమనానికి సంబంధించినవి; తెలంగాణ, రాయలసీమల నుండి శాశ్వతముగా కరువు, కాటకాలను దూరం చేయడానికి పోచంపాడు వంటి జీవనాధార ప్రాజెక్టులను శీఘ్రతతో, సత్వరంగా పూర్తి చేయడము అత్యంతావశ్యకము.

రాజస్థాన్‌లో ప్రవేశించటానికి పాక్ విఫల ప్రయత్నాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

భారత-పాకిస్తాన్ సరిహద్దులోని రాజస్థాన్ రంగంలో యుద్ధవిరమణ అమలులోకి వచ్చిన తర్వాత పాకిస్తాను భారీ ఎత్తున పాకిస్తానీలను అక్రమంగా భారత భూభాగంలోకి ప్రవేశపెట్ట ఉపక్రమించింది.

బార్మర్ సరిహద్దులో గాబ్రా పట్టణంతోసహా 150 చదరపు మైళ్లు పాకిస్తానీ భూభాగం, యుద్ధ విరమణ సమయానికి భారతదేశం ఆధీనంలో వుంది. భారతపాకిస్తాన్ సరిహద్దుకు ఐదుమైళ్ల దూరంలో ఈ ప్రాంతం వుంది. సెప్టెంబరు 8వ మన సైనికులు ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తాన్‌కు ఈరంగంలో ఒకేఒక చిన్న గస్తీ కేంద్రం వున్నది.

యుద్ధవిరమణ అమలులోకి వచ్చినప్పటినుంచి పాకిస్తాన్, రాజస్థాన్ రంగంలో యుద్ధవిరమణ ఒప్పందాన్ని 60సార్లకు పైగా ఉల్లంఘించింది. రాజస్థాన్‌లో మనభూభాగంలో వందలాది చదరపుమైళ్లు మనభూభాగం తమ అధీనంలోవున్నట్లు పాకిస్తాన్ రెచ్చే అర్థరహిత వాదనను బలపరుచుకోవాలన్నదే ఇలా యుద్ధవిరమణఒప్పందాన్ని ఉల్లంఘించటంలో పాకిస్తాన్ ఉద్దేశం.

కాశ్మీర్‌లో పాకిస్తానీలను ప్రవేశపెట్టటానికి అనుసరించిన పద్ధతికి రాజస్థాన్‌లో దుండగీండ్రను ప్రవేశపెట్టటానికి పాకిస్తాన్ అనుసరించిన పద్ధతులకూ చాలా పోలికలున్నాయి కాశ్మీరులో యుద్ధవిరమణరేఖ వెంట ప్రకృతి మార్గాలు చాలావుండడంతో ఆయుధ దుండగీండ్రులు వచ్చివున్నంగా కాశ్మీరులోయలోకి ప్రవేశించటానికి వీలయింది. అదేవిధంగా రాజస్థాన్‌లో పెద్ద పెద్ద ఇసుకప్రాంతాలు వుండటంతో, పాకిస్తానీ సైనికులు వాటి గుండా రాజస్థాన్‌లో ప్రవేశించారు.

పాకిస్తానీ దుండగీండ్రు ఆరంభంలో కొంత విజయం సాధించగలిగారుకానీ, తర్వాత భారతసైన్యం, రాజస్థాన్ సాయుధపోలీసులు (అహ్మద్ ఖాన్ ప్లాటూన్లు) అక్టోబరు 8న, బార్మర్‌కు నైఋతి దిశలో 48 మైళ్ళ దూరములోవున్న సోఢానుంచి ఈ అగంతుకులను తుడిచిపెట్టేశారు. కెల్నార్‌కు పశ్చిమంగా నాలుగుమైళ్ళ దూరంలో అంతర్జాతీయ సరిహద్దుమీదనున్న రోడ్డి నుంచి రాజస్థాన్ సాయుధపోలీసులు శత్రువులను తరిమేశారు. యుద్ధవిరమణానంతరం పాకిస్తానీ దుండగీండ్రు అన్యాయంగా దీన్ని ఆక్రమించుకున్నారు.

బార్మర్ జిల్లాలోని పవటాల గ్రామాన్ని పాకిస్తానీదుండగీండ్రనుంచి ఇటీవల మనసైన్యాలు ఆక్రమించుకున్నాయి. కెల్నార్-నవటాల ప్రాంతంలో మనస్థానాలమీద పాకిస్తాన్ జరిపిన దండయాత్రను మన సైనికులు అక్టోబరు 15న తిప్పికొట్టేశారు.

మన సైనికులకూ, రాజస్థాన్ సాయుధ పోలీసులకూ తమ బాధ్యతేమిటో బాగా తెలుసు. రాజస్థాన్ సాయుధపోలీసులకు చెందిన ఒక సైదళం ఈరంగంలో ఇసుక ప్రాంతాలలో గస్తీ విధులు నిర్వర్తిస్తుంటే, సైనికులు మనభూభాగంలోనికి విడిదళాలు ప్రవేశించకుండా కళ్ళలో ఒత్తులు వేసుకొని రాత్రింబగళ్ళు పహరా కాస్తుంటారు. ఇక్కడ బాహ్యవరణ పరిస్థితులకు వారు బాగా అలవాటు పడ్డారు. ఈ ప్రాంతములో తేళ్లు తత్వివ్రి వారు మంచినీటి కొరతనుకూడా అధిగమించగలిగారు. మాతృభూమి ప్రాదేశిక సమగ్రతను రక్షిస్తున్నామన్న భావంతో విధి నిర్వహణ కొనసాగిస్తున్న సైనికులకూ, సాయుధ పోలీసులకూ ఈ ఇబ్బందులు తెలుగులోనికి రావు.

యూనివర్సిటీ, సెకండరీ స్కూళ్ళ అధ్యాపకుల

వేతనాలు, సర్వీసు పరిస్థితుల వ్యత్యాసాలు తొలగాలని విజ్ఞప్తి

ఖమ్మం, అక్టో 26

బూర్గుంపాడు సమితి ఉపాధ్యాయుల సంఘాధ్యక్షుడు హయ్యర్ సెకండరీ పాఠశాలావరణలో అక్టోబర్ 21న ఖమ్మంజిల్లా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ పి.వి. రామకృష్ణారావు బహిరంగసభ యందు ఉపన్యసిస్తూ కొత్తగా కమీషన్ సెకండరీ విద్యను నిర్వహిస్తున్న అధ్యాపకుల యూనివర్సిటీ అధ్యాపకులమధ్య సర్వీసు పరిస్థితులు, వేతనాలమధ్య వ్యత్యాసాలను తొలగించుటకు తగు సూచనలు చేయగలదనే ఆశాభావం వ్యక్తము చేశారు. గ్రామీణ ఉపాధ్యాయుల పరిస్థితులు అభివృద్ధి చెందిననే ప్రాథమిక విద్య, సెకండరీ విద్య విజయం కాగలదని వక్కాణించారు. బూర్గుంపాడు హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. భీమశంకరరావు సభకు అధ్యక్షత వహించారు. సమితి యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆర్.వి. ప్రసాద్ సింగ్ స్వాగతం తెలిపారు. కార్యదర్శి శ్రీ యస్. రాజేశ్వరరావు కృతజ్ఞతాభివందనములను ప్రకటించారు. ఖమ్మంలో మాంట్‌ఫోర్టు హైస్కూల్‌లో సెయింట్ జోసెఫ్ కాలికల ఉన్నత పాఠశాలలందు శ్రీ రామకృష్ణారావు విద్యాప్రమాణముల ఉన్నతిని గురించి ప్రసంగించారు.

×

బ్రిటన్‌లో ఒకొక్కరు 2 వేల కప్పులటీ సేవన

లండన్, అక్టోబర్ 25

బ్రిటన్‌లో ప్రతిసంవత్సరమూ 2,000 కప్పుల టీ పానీయం సేవిస్తారు. అనగా ప్రపంచమంతటిలో మూ॥ బ్రిటన్‌లో టీ పానీయం యెక్కువగా వాడుతున్నారు. ప్రపంచజనాభాలో 60వ వంతు జనాభా మాత్రమే ఉన్న బ్రిటన్‌లో, ప్రపంచం మొత్తము మీద తయారయ్యే తేయాకులో మూడో వంతు వాడకమవుతున్నది.

అయినప్పటికీ ఇంకా యెక్కువ మంది ఇంకాయెక్కువగా టీపానీయం సేవించేట్టు ప్రోత్సహించే ఉద్యమము బ్రిటన్‌లో యీ నెలలో ప్రారంభమయినది. టీ పానీయం వాడకాన్ని ఎక్కువ చేసేందుకని ఉద్దేశించిన యీ ఉద్యమానికి వచ్చే మూడు సంవత్సరాలలో కనీసం పౌ॥ 18,00,000 ఖర్చౌతుంది.

కొనుగోలుదార్లూ, లోకర్లూ వంపిణీదార్లూ సభ్యులుగా ఉన్న టీ కౌన్సిల్ యీ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నది. ఈ మండలికి ఇండియా, శ్రీలంక ప్రభుత్వాల ఆర్థిక సహాయం కూడా ఉన్నది. ఇండియా, శ్రీలంకలకు తేయాకు వాణిజ్యం చాలా ముఖ్యం కనుక అమ్మకాలను ఎక్కువ చేసే కొత్త ఉద్యమం అవసరమని వ్యాపారస్తులు అభిప్రాయపడినందున ఈ కార్యక్రమం యేర్పాటయినది.

తేయాకు ఉత్పత్తి చేసే దేశాలలో ఇండియా పెద్దది - 1964 లో 82,80,000 పౌన్లు తేయాకు పండినది యిండియాలో. శ్రీలంకలో 48,20,00,000 లు పౌన్లు తేయాకు పండినది. ఇండియా సాలుకు 46,00,00,000 లు పౌన్లు తేయాకు యెగుమతి చేస్తున్నది. శ్రీలంక 45,00,00,000 పౌన్లు తేయాకుఎగుమతిచేస్తున్నది. బ్రిటన్‌కు దిగుమతయ్యే తేయాకులో సూటికి 60 వంతులు ఇండియా నుంచి, 40 వంతులు శ్రీలంక నుంచి వస్తున్నది. బ్రిటన్‌లో యీ ఉద్యమం నెలవిజన్‌లో అక్టోబరు 4వ ప్రారంభమైంది రాష్ట్రీయ పత్రికలూ, మహిళల పత్రికలూ యితర పత్రికలూ ప్రచారం చేస్తున్నవి.

.... — ....

దేవరకొండ తాలూకాలో క్షామ పరిస్థితులు

దేవరకొండ, అక్టోబర్ 26

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో సరియైన వర్షాలులేక సజ్జ, జొన్న, ఆముదం, వేరుశనగ పూర్తిగా దెబ్బతిన్నవి. పరిస్థితులేవేసిన తర్వాత వర్షాలులేక పొలాలు ఎండిపోవుచున్నవి, అందువలన రైతులు ఆందోళన పడుచున్నారు. తీవ్రమైన క్షామ పరిస్థితులు ఇప్పుడే ఏర్పడినవి. పశువులకు మేతదొరుకుటలేదు ఆహార నిత్యావసర వస్తువులధరలు పెరిగినవి. కూలీకు పనులు దొరుకుటలేదు వడ్లకు జొన్నలు దొరుకుటలేదు. అందువలన వెంటనే దేవరకొండ తాలూకాను క్షామ ప్రాంతంగా ప్రకటించాలని, రైతులకు తిరిగివి అప్పులుఇవ్వాలని, శిస్తులు మాఫీచేయాలని, బకాయిలను వాయిదావేయాలని కరువు పనులు చూపించి పేదలకు సహాయపడాలని ప్రభుత్వాన్ని గడ్డం పల్లి నారాయణరెడ్డి దేవరకొండ పంచాయతి సమితి అధ్యక్షుడు కోరుచున్నారు.

హిందుస్థాన్ యంత్ర పరికరాలసంస్థల పురోభివృద్ధి

హైదరాబాద్, అక్టోబరు 25

హైదరాబాదులోని హిందూస్థాన్ యంత్ర పరికరాల బదవ విభాగ కర్మాగార కట్టడ నిర్మాణం 1965-66 సంవత్సరాంతములోపు పూర్తి కాగలదని ఆశిస్తున్నారు

రాబోవు డిసెంబరు నెలలో ఉత్పత్తి ప్రారంభించునందుకొను ఈ కర్మాగారం ఒక్కటే పరికరాలే గాక ప్రత్యేక పనులకు పరికరాలు, యంత్రములను టూల్సుఫర్ లైన్లను, గేర్ కట్టింగ్ యంత్రాలను తయారుచేయుటలో ప్రత్యేకతపాదించవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

ఇప్పుడే విడుదల చేయబడ్డ బెంగుళూరు హెచ్.ఎ.టి. 1964-65 సంవత్సరపు వార్షికనివేదిక ఈ సంస్థ అభివృద్ధిని గురించి వెల్లడిచేసిన విషయములు చాలా తృప్తికరముగా ఉన్నాయి.

ఈసంస్థ నాలుగేండ్లుగా వరుసగా ప్రతిసంవత్సరము 10 శాతము డివిడెండు ఇస్తున్నది. 8 కోట్ల మూలధనముతో పనిచేయుచున్న ఈ సంస్థ ఏడాదికి 80 లక్షల డివిడెండు ఇస్తున్నది.

ఈ సంస్థ ప్రారంభించిన 14 మాసములలో 7.98 కోట్ల రూపాయలు గడించి కేరళ రాష్ట్రం కలింస్పెరిలో నాల్గవ కర్మాగారము నిర్మించింది. ఆస్ట్రేలియా, పోలెండ్ న్యూజిలాండ్, జెకోస్లావేకియా విదేశములనుండి 86 యంత్రములకు ఆర్డర్లు సంపాదించి బ్రహ్మాండమైన అభివృద్ధిని చూపింది.

మూడవ ప్రణాళిక ప్రారంభములో ఈ సంస్థలో పనిచేయువారి కనీసవేతనము 111 రూపాయలుగా ఉండినది ఇప్పటికి 144 రూపాయల స్థాయినందుకున్నది. ఇందువల్ల ఇచ్చట పనిచేయువారి తలసరి మాసవారీఆదాయము 186 రూపాయలను డి 257 రూపాయలకు పెరిగింది.

ఈసంస్థ నిల్వనిధి వారికి 28 47 లక్షల రూపాయలు లోన్స్‌కింద పంపకము చేయడంవల్ల వారి కనీసవేతనం బిలువ 164 రూపాయలకు పెరిగింది. నెలవారిగా ఇచ్చు వేతనములుకాక, ఒక్కొక్క కార్మికునికి నెలను 67 రూపాయలకు పైగావారి ప్రావిడెంట్ ఫండ్‌కుగాను, గ్రాటుయిటీ, క్షామకు వైద్య సదుపాయాలకు, ప్రయాణ సౌకర్యాలకు, ఆహార గృహసౌకర్యాలకు, ఉచితపాలు సప్లయికి, తోళ్ళు గడియారాలు సప్లయికింద పాఠశాలకు క్లబ్బులకు గ్రాంటు కింద ఈ సంస్థవారు ఖర్చు పెట్టుతున్నారు.

అదికాక పరికర్మాగారముండు ప్రదేశమువద్ద గృహములు కట్టించి నిల్వనీకి ఇచ్చారు. బెంగుళూరు జంహల్ళివద్ద 2017 గృహములు, పంజాబ్ రాష్ట్రం చండిఘర్ సమీపానవిండోర్ వద్ద 1067 గృహములు నిర్మించారు. కేరళలోని కలింస్పెరి, హైదరాబాద్ వద్ద కూకట్‌పల్లిలో 820,899 గృహములు క్రమముగా నిర్మింపబడుతున్నాయి.

పదిహేండ్లకుముందు ప్రారంభింపబడ్డ జలహల్లి కాలనీలో ఒక కిండర్ గార్టన్‌స్కూలు, ఒక ఉన్నత పాఠశాల క్లబ్బులు, పాపులు, వసతి గృహాలు, ఆస్పత్రి పిల్లలపార్కు నిర్మింపబడ్డాయి. నిల్వనిధి సంఘ సంక్షేమ, సాంస్కృతిక అవసరాలకు ఒక రంగస్థలము కూడా నిర్మింపబడింది. ఇతర హోట్లు కూడా లాభములు సంపాదించి నప్పుడు ఇటువంటి ఏర్పాట్లు చేయబడును.

— —

"వీర గాథలు"

న్యూఢిల్లీ అక్టోబర్ 26

రేడియో, సమాచార మంత్రిత్వశాఖ శాలూరు పబ్లిక్‌రేలేషన్స్ విభాగం వారు పాకిస్తాన్ దురాక్రమణగురించి "వీరగాథలు" అన్న పేరుతో ఇటీవల ఒక పుస్తకము ప్రచురించారు. ప్రజాస్వామ్యదేశం. నియంతృత్వ దేశాల సైన్యాలమధ్య జరిగిన యుద్ధాలలో సైనికులు ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు శౌర్య పరాక్రమాలు వివరించే అద్భుతగాథలు దీనిలో ప్రచురించారు.

పాకిస్తాని బాంబర్ జెట్ విమానాలు కుతాతనకలయినవైమానికయుద్ధాలశాలూకు ఫొటో గ్రాపులు కూడా దీనిలో పొందు పరచబడినాయి. అద్భుత ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు ఇచ్చే బహుమతులు పొందిన వీరుల చిత్రాలను కూడా దీనిలో ప్రచురించారు. అంతేగాకుండా, పరమవీర్‌చక్ర, మహావీర్‌చక్ర, వీర్‌చక్ర గ్రహీతల పేర్ల పట్టికను కూడా దీనిలో చేర్చారు.

— —

భారత విజయాన్ని కాంక్షిస్తూ ముస్లిం ల ప్రార్థనలు

రాయపూరు, అక్టో 26

భారత పాకిస్తాన్ యుద్ధములో భారతవిజయాన్ని కాంక్షించుతూ, ప్రార్థనలు జరుపుటకు, ఈ మాసాంతములో దేశం లోని మూలలనుండి పదిలక్షలమంది ముస్లిములు అజ్మీరు రానున్నట్లు అఖిల భారత ముస్లిం ముత్తెడా మహాజ్ సంస్థ కార్యదర్శి మౌలానాహమీదలీ వెల్లడించారు.

సైన్యం, సుకర్నోల మధ్య మరొక ప్రతిఘటన

ఇండోనీషియా అంతటా కమ్యూనిస్టుల ఏరివేత కార్యక్రమం తారస్థాయిలో అమలు

సింగపూర్, అక్టో 26

ప్రస్తుతం జకార్తాలో ఇండోనీషియా సైన్యానికి, ప్రెసిడెంట్ సుకర్నోకు మధ్య తీవ్ర విభేదాలతో కూడిన మరొక ప్రతిఘటనలు పొగుచున్నట్లు స్పష్టమౌతున్నది. సుకర్నో ఎన్ని విజ్ఞప్తులు చేసినా సైన్యం ఇండోనీషియా అంతటా కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని అనుబంధకార్మిక మహిళాసంఘాలను కూడా రద్దు పరిచి అన్ని రంగాలలోనూ కమ్యూనిస్టులని ఏరివేస్తూనే ఉంది. ఈ ఏరివేతను గట్టిగా శత్రునిశ్శేషంగా సాగించాలిందని ఇండోనీషియా రక్షణ మంత్రి జనరల్ నసూషన్ జకార్తా రేడియో నుండి ప్రకటించాడు.

జనరల్ ఉంటూంగ్ తన విప్లవానికి ఒక సాక్ష్యం అమెరికా ప్రోద్బలంతో ఏదో విప్లవం, జరుగబోతున్నట్లు తెలిసి తాను విప్లవం తెచ్చినట్లు ప్రకటించిన రంతా అసత్యమేనని జనరల్ సుహార్తో మొన్న శనివారం ప్రకటించిన అంతాన్నే జనరల్ నసూషన్ కూడా బలపరిచాడు. ఆ విప్లవంలో అనేకమంది సైన్యాధిపతులు చనిపోయినందున సైనిక విభాగంలో పునర్నిర్మాణానికి జనరల్ సుహార్తో పథకాలు ప్రతిపాదించాడని వాటినిబట్టి సుకర్నో అంగీకరించడం లేదనీ తెలుస్తున్నది.

సుకర్నోను కాదని సైన్యంకమ్యూనిస్టుల అణచివేతను సాగిస్తున్నప్పటికీ సుకర్నో ఇంకా కమ్యూనిస్టుల పట్ల సహృదయుడనే ప్రవర్తిస్తున్నాడు.

మూడువేల దీవులతో ఉన్న ఇండోనీషియాఅంతటా ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీ నిషేధింపబడి ఉంది. దక్షిణ సుమాత్రా, ఉత్తర సుమాత్రా, దక్షిణ సిలెబెస్, బోర్నియో, పశ్చిమ జావా, జకార్తా ప్రాంతాలన్నింటా కమ్యూనిస్టుల పరివేత కార్యక్రమాన్ని ఆయా కమాండర్లు నిర్వహిస్తున్నారు.

అలోస్టార్ పేకియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'రుదేపాపో' తాలిసారిగా ఇండోనీషియా పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ సెప్టెంబరు 30 విప్లవంఇండోనీషియాను పాశ్చాత్యశక్తులనుండి కాపాడడానికే గాని అధికారం కైవసం చేసుకోడానికి జరిగింది కాదనీ తమ సానుభూతి ఇండోనీషియా కమ్యూనిస్టుల పట్ల కలదనీ వ్రాసింది.

— —

ఆడవారే నమ్మకస్తులు

పశ్చిమ జర్మనీలో జరిగిన సర్వేలో తేలిన అంశం

పశ్చిమబెర్లిన్, అక్టోబర్ 26

ఆడవారు, మగవారిలో ఎవరు నమ్మకస్తులో, ఎవరుకాలో ప్రత్యేకముగా ఆలోచించవలసిన అవసరము వుండదు కాని, యీ ప్రశ్నను పశ్చిమ జర్మనీలో జరిగిన ఒక పరిశోధన ప్రకారము మగవారికంటె ఆడవారే కాము పనిచేసే సంస్థలకు, తమ అధిపతులకు నమ్మకంగా వుంటూ, విధేయతతో వ్యవహరిస్తారని తేలింది. కొందరు ఆడవారు పెద్ద వుద్యోగాలను ఎక్కువ జీతాలను, సైతం త్యాగం చేసి, తమ తమ సంస్థలలో అంతకుమయి పోయిన సంబంధాలు ఎన్నో వున్నాయి. ఎక్కడయితే మంచి వాతావరణం వుంటుందో అక్కడేవుండి పోవాలని వీరంతా ఆశిస్తూ వుంటారు.

పశ్చిమ జర్మనీలో వుండే మొత్తం వుద్యోగినులలో కనీసం సగంమంది వివాహం అనంతరం కూడా వుద్యోగాలు చేసూనే వుంటారు. పిల్లలతో చాలామందికి డబ్బుతో అవసరం లేకపోయినా వుద్యోగాలు చేస్తూనే వుంటారు. తాము పని చేసే సంస్థలకు తాము అవసరం అనే భావం మగవారికన్నా వీరికే ఎక్కువగా వుంటుంది. ఉద్యోగాలకోసం యితర ప్రాంతాలకు వెళ్ళిన ఆడవారు, చాలా కాలం తరువాతనే, అంటే వారిపిల్లలు కూడా పెరిగి పెద్దవారయిన తరువాత, తిరిగి తమతమ గ్రామాలకు చేరుకుంటున్నారు. పెద్దపెద్ద ఆఫీసులలో వుండే అధికారులు కూడా వీరిని గురించి ఎంతో గొప్పగా చెబుతూ వుంటారు. సంస్థ అభివృద్ధిలోను, నిత్య కార్యకలాపాల్లోను, వీరంతా ఎంతో ఆసక్తి చూపుతారు

ఉద్యోగినులమీద, ముఖ్యంగా ఇటీవలి రోజుల్లో, పశ్చిమ జర్మనీలో అందరికీ గౌరవం ఎక్కువయింది. అందువలనే కొన్ని కొత్త సంస్థలు కూడా ఆడవారినే ఉద్యోగాలకు ఎన్నుకొంటున్నారు. (యు. పి. యస్.)

....—

షిల్లాంగ్‌లో నవంబరు 1 నుండి రేషనింగ్

షిల్లాంగ్, అక్టోబరు 26

గౌహతి షిల్లాంగ్‌లో నవంబరు 1 నుండి బియ్యం, పిండి మున్నగు ఆహార పదార్థాలకు నగదు ధరల లాంఛన పాయింట్ రేషనింగ్ అమలు జరుపడానికి అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది.

రెండు పాక్ టాంకులను ధ్వంస మొనర్చిన అయూబ్ ఖాన్

పశ్చిమరంగంలో ఒకచోటనుంచి అక్టోబర్ 26

భారత పాకిస్తాన్‌లమధ్య ఇటీవలి పాయుధ సంఘర్షణలో విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించిన నాయబ్ రిసాల్‌దార్ అయూబ్‌ఖాన్‌కు వీరచక్రపతకం బహూకరించబడింది. తొలిరోజునే అంటే సెప్టెంబర్ 9 వ తేదీన ఆయన పనిచేస్తున్న దళానికీ, పాక్ సైనిక దళానికీ జరిగిన పోరాటంలో రెండు శత్రు టాంకులను ఆయన నాశనము చేశారు. నియాల్ కోట రంగములో పురోగమిస్తున్న మన సైనికులను చుట్టుముట్టడానికి శత్రు టాంకులను పంపారు. అయూబ్‌ఖాన్ దళం నాయకుడు శత్రు టాంకుల పురోగమనాన్ని ఆరికట్టవలసిందిగా ఉత్తరువు చేశారు. నాయబ్ అయూబ్‌ఖాన్ వెనక్కు తిరిగి అల్లంత దూరాన వెనుకనుంచి వస్తున్న శత్రు టాంకులపై కాల్పులు జరిపారు. ఈ సంఘర్షణలో నాలుగు పాకిస్తాని టాంకులుపూర్తిగా ధ్వంస మైనాయి. మరికొన్ని దెబ్బతిన్నాయి.

నాయబ్‌రిసాల్‌దార్ అయూబ్‌ఖాన్ రాజస్థాన్‌లోని ఝుంఝూను జిల్లాకు చెందినవాడు. ఆయన 1950 లో సైన్యంలో చేరాడు ఆయన తండ్రి ఇమామ్ అలీఖాన్ ఇదే దళంలో 20 ఏళ్లు పనిచేసి 1947లో రిటైరైనవాడు. తన పుత్రుని ధైర్య సాహసాలను మెచ్చుకుంటూ ఆయన అదళం సేనానికి ఒక లేఖ వ్రాశారు.

—×

దానముగా లభించిన గ్రామాలు

అభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వ పూర్తి సహకారం

హైదరాబాద్, అక్టో 26

ఈమధ్య మహబూబ్ నగరములోని చౌన్‌పేలలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ అధ్యక్షతన జిల్లా ప్రముఖులు, కార్యకర్తలతో కూడిన ప్రధాన సమావేశం జరిగింది. అందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమంత్రి శ్రీ కోటరామస్వామిగారు, జిల్లాకలెక్టరు, సహకార సంఘ సర్ రిజిస్ట్రారు, ఉమ్మెత్తల కేశవరావు, పల్లెర్ల హనుమంతరావు మొదలుగాగల ప్రముఖులు అడుపాల్గొన్నారు. శ్రీ కోట రామస్వామిగారు గ్రామదాన కార్యక్రమాన్ని మిక్కిలి శ్లా

నేడే చూడండి



రాజేశ్వర్- సికిం|దాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-15

నేడు, రేపు
ఉ॥ 10-30 గం. |ప్రత్యేక ఆట:
రాజాధిరాజు కథ
తా॥ పద్మిని, ఎమ్. జి. ఆర్. నంబియార్, వీరప్ప,
ప్రకాష్
నుంగల్ హోటల్, హై|దాబాద్

12వ సంయుక్త వారం
బి. ఆర్. ఫిల్మ్స్ మహోజ్వల చిత్రం
వక్త

బసంత్ అజంతా
హై|దాబాద్ సికిం|దాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-45.

ఆషా -శాలిండ హై'
పరిమితమైన ఒప్పందం
2 రోజులు మాత్రమే
మరియు
లిబర్టీ సింధ్
బాంబే లాహూర్
-మువీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్

నేడు ఉ॥ 11-15 కు
ప్రత్యేక ఆట:
లైలా మజ్నూ
తా॥ నాగేశ్వరరావు, భానుమతి, ఎస్. వి. రంగారావు.
కమల్- చాదర్‌ఘాట్, హైదరాబాద్

నేడు రేపు
ఉ॥ 11-00 గం॥ |ప్రత్యేక ఆట
సిపాయ్ కూతురు
తా॥ కె. సత్యనారాయణ, నాగయ్య, రమణారెడ్డి, గుమ్మడి, జమున, సూర్యకాంతం.
ఆషా టాకీస్
శాలిండ, హైదరాబాద్
తగ్గింపు రేట్ల పై

సోవియట్ దేశంలో ఇండియాపట్ల గాఢమైన సానుభూతి

సినీ నటులు శ్రీ జగ్గయ్య ఉద్ఘాటన

మాస్కో, అక్టో 25

"సోవియట్ యూనియన్‌లో సామాన్య |ప్రజలందరిలోనూ భారత దేశంపట్ల గాఢమైన సానుభూతివుంది. మేధావుల విషయం చేరే చెప్పనక్కర లేదు. ఆ దేశంలోని స్త్రీపురుషులందరూ భారతదేశంపట్ల స్నేహభావాలను, అభినందనలనూ స్పష్టంగా |ప్రకటిస్తున్నారు. ఏదో రాజకీయ మర్యాద రోసము వారలా అనడములేదు. అది వారి హృదయపూర్వకమైన, కపటమైన సానుభూతి |ప్రకటన" అని |ప్రఖ్యాత దక్షిణ భారత సినీ నటులు, రచయిత అయిన శ్రీ కె. జగ్గయ్య ఒక ఇంటర్వ్యూలో అన్నారు. కార్కి (లర్లండు)లో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి వెడుతూ మధ్యలో శ్రీ జగ్గయ్య మాస్కో నగరములో నాలుగు రోజులు గడిపారు. భారత-సోవియట్ సాంస్కృతిక సంఘంవారు అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. మాస్కోలో సోవియట్-భారతస్నేహ సంఘంవారి అతిథిగా శ్రీ జగ్గయ్య మాస్‌ఫిలిం స్టుడియోను, యితర |ప్రయోగాత్మక ఫిలిం స్టుడియోలను సందర్శించారు. మాస్కో నగరదృశ్యాలను తిలకించారు.

మాస్కో నగరంలో మనకు స్పష్టముగా కనిపించే లక్షణమేమిటంటే చక్కని ప్లాను |ప్రకారం జరిగిన నిర్మాణము అని శ్రీ జగ్గయ్య అన్నారు. అంతేకాక తాము చూసిన అనేకవిధాల నగరాలన్నిటికంటే మాస్కో నగరమే అత్యంత పరిశుభ్రమైన నగరం అని కూడా ఆయన అన్నారు.

భారతదేశములో తయారయినన్ని చలన చిత్రాలు సోవియట్ యూనియన్‌లో తయారుకాకపోయినప్పటికీ సోవియట్ చలన చిత్రాలలోనున్న |ప్రత్యేకతనమిటంటేసాంకేతికంగానూ, కళాత్మకంగానూ అవి ఉన్నత స్థాయికి చెందినవిగా వుంటాయి. పరిమాణానికి గాక నాణ్యతకే వారు ఎక్కువ |ప్రాధాన్యతనిస్తున్నట్టు కనిపిస్తుంది. వారికి అద్భుతమైన సాంకేతిక పరికరాలున్నాయనీ, వాటివల్ల మానవ|శ్రమ చాలా తగ్గుతుందనీ చిత్రాలనాణ్యతను పెంచడానికది తోడ్పడుతుందనీ శ్రీ జగ్గయ్య అన్నారు. వారి చిత్రాల నాణ్యతకు తోడ్పడే మరొక విషయం నటీ, నటకులున్న అద్భుతమైన నటనా కౌశలము. వారంతా ఫిలిం సంస్థలలో శిక్షణ పొందుతారు. నాటకరంగంమీద అనుభవం సంపాదిస్తారు. ఆ తరువాత తెరమీద తమ సామర్థ్యాన్ని ఋజువు చేసుకుంటారు.

సోవియటు నటీనటులు తమ కార్యకలాపాలను ఒక్క చలనచిత్ర నటనకే పరిమితంచేయరు. స్టూడియోలో పని లేనప్పుడల్లా వారు నాటకాలు వేస్తూ వుంటారు. సోవియటుదేశంలో సినిమా రంగానికి ఎంత గౌరవంవుందో నాటకరంగానికి కూడా అంత గౌరవంవుంది.

"మాస్కోలో దాదాపు 200 |ప్రయోగాత్మక ఫిలిం స్టుడియోలున్నాయి. అవి కళాకారులకు, సాంకేతిక నిపుణులకూ చక్కని ట్రైనింగ్ పాఠశాలలుగా ఉపయోగపడతాయి. సృజనాత్మకమైన సామర్థ్యంవున్న వారు ఫిలిం నిర్మాణంలను, నాటక |ప్రయోగాలను ఆకర్షిస్తారు. మన సినిమా నాటకకళలు నేర్చు అభివృద్ధి చెందడానికి మనం కూడా ఆ పద్ధతిని అనుసరించవచ్చు" అన్నాడు శ్రీ జగ్గయ్య సోవియటు యూనియన్‌లో కళాకారులకు లభించే |ప్రోత్సాహం జగ్గయ్యగారిని ముగ్ధులను చేసింది.

"అక్కడి కళాకారుల జీవిత పరిస్థితి ఎంతో బాగుంది. వారు పనిచేసే పరిస్థితులు కూడా చాలా బాగున్నాయి. నిజానికి అలాంటి పరిస్థితులు కల్పింపబడినప్పుడే సృజనాత్మకమైన కృషి వర్ధిల్లుతుంది" అన్నారు శ్రీ జగ్గయ్య.

నేడే చూడండి: నేడే చూడండి:
ఆలయ ఫిల్మ్స్ వీలునామా
నిర్మాతలు: దర్శకత్వం:
ఎం. కె. రెడ్డి, టి. వి. రెడ్డి కె. హేమాంబరధరరావు
అశోక్ అంజలి
హై|దాబాద్ సికిం|దాబాద్
ఆటలు: 2-30, 6-30, 9-30 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు లక్ష్మి- వరంగల్ —వాణి రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి
శోభనాచల వారి:
* కీలుగుఱ్ఱం *
(తెలుగు)
సంగీతం :- ఘంటసాల
తా॥ ఎ. నాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి, కనకం.
దిల్ షాద్- హైదరాబాద్
|పతిరోజూ 8 ఆటలు: 2-15, 6-00, 9-15 గం॥



హైదరాబాద్-ఎ

గురువారం అక్టోబర్ 28
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సు |ప్రభాతం, 6-40 అం-వా. 6-45 భక్తిరంజని. (విజయవాడనుండి రికార్డు), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 |పాంతీయ (విజయవాడ నుండి రికార్డు), 7-30 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, 7-45సంగీత శిక్షణ, 8-00 అం-వా. 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడవలె, 9-00 |వసారసమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు 12 05 |వసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30అం-వా, 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 సరదార్ కాయ్ కిరాడికర్, 2-30 |వసారసమాప్తి.

సా॥5-30 స్థానిక |వకటనలు,5-35 |గామలక్ష్మి, 6-00 అం-వా, 6-05 పద్యపఠనము, 6-15 |పాంతీయ వార్తలు. 6-25 |వస్తుశాంతం 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష ధరలు, 7-30 చతురంగం (విజయవాడ నుండి రికార్డు). 7-45 మారెళ్ళ శేషరావు: వయొలిన్, 8-30 ఢిల్లీ నుండి రికార్డు, 8-45 సితార్. వయొలిన్, క్లారినెట్,లిలయ విద్వాంసులు, 8-55 |వస్తుశాంతము. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (విజయవాడ నుండి రికార్డు), 10-30 అం-వా, 10-35 |వసారసమాప్తి.

హైదరాబాదు-బి

89 42 మీ (3365 కిలోసై)
(హై|దాబాదుమాత్రమే)

7-ఉ॥ 6-30 హై|దాబాదు ఎ వలె, 45|వసార సమాప్తి.

8-00 హై|దాబాదు ఎ వలె,9-00 |వసారసమాప్తి.

మ॥ 11-45 హై|దాబాదు ఎ వలె, 12-05 |వసార సమాప్తి.

12-30 హై|దాబాదు ఎ వలె, 1-00 వయొలిన్: లిలయవిద్వాంసుడు, 1-30 హై|దాబాదు ఎ వలె, 2-00 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, 2-30 |వసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హై|దాబాదు ఎ వలె. 7-00 తె-వా, 7-15 హై|దాబాదు ఎ వలె, 8-30 వయొలిన్: లిలయ విద్వాంసుడు, 8-55 హై|దాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35|వసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తె-వా, 7-15 |పాంతీయ, 7-30 సంగీత శిక్షణ, 7-45 ఎస్. రమణి: వేణువు, 8-00 అం-వా, 8-15 హిం-వా. 8-30 (హై|దాబాదు నుండి రికార్డు). 9-00 |వసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక |వకటనలు. 5-35 |గామలక్ష్మి (హై|దాబాదు నుండి రికార్డు), 5-50 బాలవిహార్ (హై|దాబాదు నుండి రికార్డు), 6-05 పద్యపఠనం (హై|దాబాదు నుండిరికార్డు), 6-15 |పాంతీయ వార్తలు, 6-25 |వస్తుశాంతము, 6-30 వ్యావసాయిక విషయాలు (హై|దాబాదు నుండిరికార్డు), 7-00 తె-వా, 7-15 హై|దాబాదు ఎ వలె, 7-30 చతురంగము రూపకము, 7-45 రాగం, తానం, పల్లవి (హైదరాబాదు నుండి రికార్డు), 8-30 ఢిల్లీ నుండి రికార్డు, 8-45 విరామ సంగీతము, 8-55 |వస్తుశాంతము 9-00అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతము, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (తెలుగు) కరదీయ హిందీ మాతృక: తె. పి. మాధుర్ రేడియో అనుసరణ: సత్యం| 10-30 అం-వా, 10-35 |వసార సమాప్తి.

రొడీషియా ఆఫ్రికన్‌లకే రష్యా మద్దతు

మాస్కో, అక్టోబరు 26

దక్షిణ రొడీషియా శ్వేతజాతీయులు స్వయంగా స్వాతంత్ర్యం |ప్రకటించే పథములో ఆజాతి విద్వేష నేరస్థ |ప్రభుత్వాన్ని రష్యా పరిగణించబోదనీ అక్కడి ఆఫ్రికా |ప్రజలను బలవరుస్తుందనీ టాస్ వెల్లడించింది.

|బిటిష్|ప్రధాని హెరాల్డు విల్సన్ రొడీషియా రాజధాని సాలిస్బరికి ప్రయాణమై వెళ్ళి సందర్శంగా టాస్ ఈ |ప్రకటన చేసింది.

భారత దేశాన్ని దూరం చేసుకోవద్దని చెస్టర్ బౌల్స్ సలహా

వాషింగ్‌టన్, అక్టో 26

భవిష్యత్తులో భారత దేశానికి సహాయం అందించేటప్పుడు రాజకీయ షరతులు పెట్టవద్దని, అలా పెడితే, ఒకరి సాయాన్ని అర్థించకుండా భారతదేశం తన కాళ్లమీద తానే నిలుచుండే ప్రయత్నం చేయవచ్చనీ, భారత దేశములో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్సు అమెరికా కాం|గ్రెసుప్రభుత్వానికి |వాసిన జాబు ద్వారా వివరించారు.

గత కొద్ది వారాలుగా దేశములో |ప్రదర్శితమైన సమైక్యత, ఎచ్చటామత కలహాలు రేకెత్తకుండుట, సాధించిన సైనిక విజయాలు - ఇవన్నీ భారత దేశానికి ఆత్మ విశ్వాసాన్ని కలుగచేస్తున్నాయనీ తెలియచేశారు.

చెస్టర్ బౌల్సు ఈ జాబును డెమొక్రటిక్ పార్టీ సభ్యులు క్లీవ్‌లాండ్‌కు వ్రాశారు. వారు ఈజాబును పత్రికలకు విడుదల చేశారు.

ఇటు అమెరికానుండి గాని, అటు రష్యానుండి గాని సహాయం అందటం అనేది అనుమానాస్పద విషయముగా తయారైంది కనుక తాను స్వయముగా కాశ్మీరు సమస్యవల్ల భారత దేశం గుర్తించినదనికూడా బౌల్సువ్రాశారు.

అమెరికా తాను ఇచ్చే ఆర్థిక సహాయానికి ఏవైనా ఆర్థిక సంబంధమైన షరతులు పెడితే భారత దేశం అంగీకరించగలదుగాని, ఆత్మగౌరవానికి భంగకరమైన రాజకీయ షరతుల విధి వుసకు అంగీకరించదని కూడా వీరు వివరించారు.

తైవాను భారతదేశం నమ్మటము లేదని, చైనా దురాక్రమణ యత్నాలను ఎదిరించుటకు సిద్ధంగా ఉన్నదని వీరు |వాశారు.

కొన్ని ఆఫ్రికా ఆసియా దేశాలతో చేసుకొన్న ఒప్పందాలు ఉపయోగకరముగా లేవు గనుక వాటిని రద్దుచేసుకోవాలని భారతదేశం భావిస్తున్నదని వీరు వెల్లడించారు.

అమెరికాకు ఇప్పటికీ భారత దేశములో పలుకుబడి వుందనీ, తన భవిష్యత్తాశయ సాధనకు అనుగుణముగా భారతదేశాన్ని వినియోగించుకోవాలి కనుక, అమెరికా భారత దేశము యొడల అవలంబిస్తున్న వైఖరిలో మార్పు రావాలని గూడా వీరుసూచించారు.

ఇంజక్షన్‌ల ద్వారా ఆహారం

పశ్చిమజర్మనీలో |ప్రయోగం

ఎర్లాంజెన్, అక్టో 23

పశ్చిమ జర్మనీలో |పతి ఏటా వేలకొలది కొత్తగా వైద్యులు తయారవుతుంటేవీరందరూతమ|పతిభనువినియోగిస్తూ, వెలువరించేమందులు, కొత్త కొత్త అంశాలు అంతకంటె అధిక సంఖ్యలో వెలుగులోకి వస్తున్నాయి. ఇంతకాలముగా మనిషికి కావలసిన పూర్తిఆహారాన్ని ఇంజక్షన్‌ల ద్వారా యిచ్చేవీలులేక పోయేది. ఇప్పుడు ఆ పరిస్థితి తొలగిపోయింది. అన్నిరకాల విటమిన్‌లను, ఆహారాన్ని ఇంజక్షన్‌ల ద్వారా యివ్వటానికి వీలవుతుంది. ఈ ఇంజక్షన్‌ల ద్వారా క్రొవ్వు పదార్థాలు, |పొటీన్లు చక్కెరలను కూడా యివ్వటానికి వీలుంది.

ఆహారాన్ని పూర్తిగా యింజక్షన్‌ల ద్వారా యివ్వాలనే భావం పరికొత్తది. మొన్న మొన్నటివరకు క్రొవ్వు పదార్థాలను ఎలా పంపాలా? అనేది సమస్యగా వుండేది. పశ్చిమ జర్మనీస్వీడన్ దేశాలకు చెందిన శాస్త్రజ్ఞులు ఇటీవలనే కనిపెట్టిన ఒక కొత్త విధానం మూలముగా |క్రొవ్వు పదార్థాలను కూడా శరీరం ఆకర్షించుకోగలుగుతోంది. ఇది యింతవరకు విజయవంతం కాగలదో తెలిసికొనేందుకు జర్మన్ శాస్త్రజ్ఞులు చాదాపు మూడు వేల సార్లు యీ పరిశోధనచేసి చూశారు. ఎర్లాంజెన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టరు వాన్ లాంగ్ |ప్రయోగాత్మక పరిశోధనకు ఆధ్వర్యం వహించారు.

కార్బోహైడ్రేటుల స్థానములో క్రొవ్వు పదార్థాలను వుంచవచ్చునే అభిప్రాయం యింతకాలముగా సూత్ర|పాయముగానే వుండేది. ఇప్పుడు ఆచరణలోకికూడా రాగలిగింది. కార్బోహైడ్రేటులకుకొవ్వుపదార్థాలకు ఎంతో తేడా వున్నా యీరెండిట్లోను న్ని సామ్యాలు లేకపోనందున- ఒకదాని స్థానంలో మరొకటి వుంచాలనే అభిప్రాయం కలిగింది. ఈ క్రొవ్వు పదార్థాలను కూడా ఒక దశవరకే శరీరంలోకి ఎక్కించటానికివీలవుతుంది అదనపు దాటితే-అంటే అంతకన్న పదార్థాలను ఎక్కించాలనుకొంటే- కొత్త మార్గమేదయినా కనిపెట్టవలసిన అవసరం వున్నది.

రెండవ |ప్రపంచ యుద్ధపు కాలములో అమెరికా |క్రొవ్వుపదార్థాల మీద కొన్ని పరిశోధనలు జరిగాయి. సైనికులకు ఎంతో శక్తిని. ఆహారాన్ని అందచేయవలసి వచ్చింది. కాని ఆ పరీక్షలు విజయవంతము కాలేదు. ఆ తరువాత కొన్నిసంవత్సరాలకే పశ్చిమజర్మనీలో ఎర్లాంజెన్ విశ్వవిద్యాలయంలో యీ పరిశోధనలు ఆరంభమయాయి. మొదటో జరిగిన కొన్ని పరీక్షలు విజయవంతంకాలేదు. ఇలాంటివెన్నో అయిన తరువాతగానికార్యజ్ఞులకా విజయాన్ని సాధించలేదు. ఈ విజయపట్ల అందరూ హర్షం వెలిబుచ్చారు కూడా.

ఈకొత్త పరిశోధనవలన తేలిన ఫలితాల |ప్రకారం ఆస్పత్రులలో రోగులకు పరిశోధనద్వారకు ఆహారం ఇవ్వటం అవసరం అని కొందరు నిర్ధారణగా చెప్పారు.

చాలాకాలం నుంచి కొత్త వస్తు కనిపించేలా లోటు యీమధ్యనే తీరింది. కొలిసారిగా యీ విజయాన్ని సాధించిన ఘనత పశ్చిమజర్మనీకే దక్కింది (యు పి. ఎస్.)

శత్రువుల కాల్పులకు లెక్కచేయని జవాన్

జమ్ము, అక్టోబరు 26

క్రిందటినెల 1వ తేదీన పాకిస్తాన్ ఛాంబ్ రంగములో యుద్ధ విరమణ రేఖనూ, అంతర్జాతీయ సరిహద్దునూ అతిక్రమించి అయుధ శకటాలను పంపగా, అగ్రపాంతాలలోని మన సైనికులు ఆరోజు తెల్లవారుజామునుంచీ యుద్ధం చేయవలసి వచ్చింది. దాంతో మన సైనికులకు మందుగుండు సామగ్రి కొరతపడింది. శత్రువులు విచ్చలవిడిగా శతఘ్నులు మోటార్లు మొదలయినవి |ప్రయోగిస్తున్నారు

శత్రుదాడిని |పతిఘటించాలంటే అ |పక్కవున్న |ప్రదేశాలనుంచి మందుగుండు సామగ్రిని అగ్రపాంతాలకు చేర్చటం అవసరం అయితే, యిది చేయటమంటే, ప్రాణాలకు అశవదులు కోవటమేనన్న మాట. ఎందుకంటే, శత్రుఘ్నుగుండు |దెబ్బ తగిలినవుడు ఆ మందుగుండు సామగ్రి పేలిపోతుంది. అతడు మరణిస్తాడు- అయితే, 24 సంవత్సరాల యువకుడు. ఒకజవాన్. ఈ బాధ్యత నిర్వర్తిస్తానని ముందుకు వచ్చారు. మూడు టన్నుల బరువు మోయగల లారీనిండా మందుగుండు సామగ్రినింపాడు. తోటివారు హర్షధ్వానాలు చేస్తుండగా అతడు అలా లారీ ముందుకు నడుపుకుపోయాడు. శత్రువులు శతఘ్నుల నుంచి తప్పించుకోటానికి లారీని వంకరటి కరగా నడిపారు ఎప్పటివలెనే శత్రువులు తుపాకి కాల్పులు గురిపెట్టారు. అయితే శత్రువులు తీవ్రముగా కాల్పులుజరపనారంభించారు.

అయినప్పటికీ జవాన్ ధయిర్యం విడవలేదు. తన లారీని ఒకశాలువలో దించారు. లారీని ఇంకా ముందుకు తీసుకుపోవటం దుర్లభమని |గహించాడు. మనసైనికులు పోరాటం కొనసాగించాలంటే అమందుగుండు సామగ్రి అగ్రపాంతాలకు చేర్చటం అవసరమని కూడా అగనికి తెలుసు. అందుచేత ఆయన మందుగుండు సామగ్రిని క్రిందకు దించి అగ్రపాంతాలకు మోసుకు వెళ్ళాడు. మందుగుండు సామగ్రినంతా అగ్రపాంతాలలోని సైనికులు అందచేసిన తరువాత ఆ లారీని తలక్రిందులుగా త్రిప్పి అక్కడే వదిలేసి వెళ్ళారు. తోటిసైనికులు హర్షధ్వానాలు చేసి అతన్ని గొప్పగా |పశంసించారు.

రాకపోకలు

న్యాయ శాఖా మంత్రి పర్యటన

న్యాయ, శాసన, దేవాదాయ శాఖల మంత్రి శ్రీ పి. వి నరసింహారావు, అక్టోబరు 28 వ తేదీనవనవరికి కైలుదేశ వెళుతారు. మర్నాడుఅనంతపూర్‌కు వెళ్తారు. 30 వ తేదీన తదిరికి వెళ్తారు. మర్నాడు హార్స్‌లీ హిల్స్‌ల్లో కొండల్ని సందర్శిస్తారు. తిరిగి నవంబరు 2 వ రాజధానికి చేరుకుంటారు.

నీటిపారుదల శాఖా మంత్రి కడ్‌తల్ పర్యటన

నీటి పారుదల, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి అక్టోబరు 31 వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా, కడ్‌తల్ |గామాన్ని సందర్శించి శిలాన్యాసం|దానికి |పారంభోత్సవం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం తిరిగి రాజధానికి చేరుకుంటారు.

హోం మంత్రి పర్యటన

హోం మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అక్టోబరు 27 వ తేదీన కొత్త ఢిల్లీకి వైలుదేశ వెళ్తారు. 30 వ తేదీన అక్కడ జరిగే కేంద్ర పర్యాటక మండలి సమావేశములో పాల్గొంటారు. నవంబరు 1 వ తేదీన అజ్మీరు సందర్శిస్తారు. తిరిగి రాజధానికి 5 వ తేదీన చేరుకుంటారు.

ఆదాయములో పొదుపునకు పథకం

హై|దాబాదు, అక్టోబరు 26

|ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా |ప్రభుత్వమువారు తలపెట్టిన జాతీయ పొదుపు పథకానికి నవంబరు 1 నాటికు లోపుగా తుదిమెరుగులు దిద్దబడును.

ఈపథకం |ప్రకారము నెలకు 500 రూపాయలకు పైగా ఆర్జించు వారు వారి ఆర్జనలో 5 శాతము పొదుపు చెయ్యాలి- నెలకు వెయ్యిరూపాయలు మొదలు 15వందలవరకు ఆర్జించువారు 7న్నర శాతము. నెలకు 15 వందలకు పైగా ఆర్జించువారు 10 శాతము పొదుపుచెయ్యాలని నిర్ణయించబడింది.

చెరకు పంటకు పట్టే చెదలు

బి-హెచ్-సి-, ఆల్డ్రిన్ హెప్టాక్లోర్ మొదలయిన వాటితో భూమిని సంస్కరించి, చెదలను అరికట్టవచ్చును |క్రిమినాశక ఔషధాలను అదనులో, పరియైనపాళ్ళలో ఉపయోగించినట్లయితే, ఫలితాలు బాగుటాయి,

చిత్తనాలను చల్లదానికిముందు ఈ మందులను చల్లినప్పుడు వరదలవలన ఇవి కొట్టుకొని పోకుండా చూడాలి. మందులల్లిన తరువాత వరదలు వచ్చినట్లయితే తిరిగి మందులను చల్లవలసివుంది ఈ మందులు పశ్చిమబెంగాలులో చెరకుపంటను చెదల బారినుండి రక్షించడానికి బాగా ఉపయోగపడ్డాయి- ఆయా నేలల ననుసరించి, ఇవి ఎంతవరకూ ఉపయోగకరముగా వుటాయో, స్థానిక వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి సరిఉపయోగించాలి.

యూరియా ద్వారా ఎక్కువ పంటలు

మధ్యప్రదేశ్‌లో రైతులు నత్రజనికి అమోనియం సల్ఫేటుకుబదులుగా ఎక్కువగా యూరియాను ఉపయోగిస్తున్నారు- యూరియా అమోనియం సల్ఫేటుకంటె యొక్కువ మాతమేళాశ, యొక్కువ పంటల నిస్తుంది- రాష్ట్రీయ వ్యవసాయశాఖ వారు పైరెండు పంటలు పండాయో పరిశీలించి చూశారు- గోధుమ, వరి పంటలకు రెండూ సమానముగానే పనిచేశాయి- జొన్న, పత్తి పంటలవిషయములో యూరియా అమోనియం సల్ఫేటుకంటె యొక్కువపంటనిచ్చింది- యూరియా విషయములో ఇంకొక సౌకర్యం కూడా వుంది- దీనిని నేల మీదవేయనవసరంలేదుండా, మొక్కల ఆకుల మీద కూడా చల్లవచ్చును-

అమోనియం సల్ఫేటులో 20.5 శాతం నత్రజని. యూరియాలో 46.0 శాతం నత్రజని లభిస్తుంది

ఢిల్లీలో ఎక్కువగా కూరగాయల ఉత్పత్తికి పథకం

ఢిల్లీలో కూరగాయలను యొక్కువగా పండించి, తక్కువ ధరకు అమ్మడానికి రూ. 24 లక్షలతో ఒక పథకం తయారుచేయబడింది- ఈపథకం |ప్రకారం కూరగాయలను పండించడానికి యొక్కువ నేల సాగులోనికి తీసుకొనిరాబడుతుంది. కూరగాయలు చెడిపోకుండా నిల్వచేసి; వేరవి నెలలలో సరఫరా చేయడానికి, సమర్థతతో పంపిణీ చేయడానికి ఏర్పాట్లు జరుగుతాయి దీనికై రాబోయే రెండు సంవత్సరాలలోనూ ఇంకా యొక్కువ సొమ్ము కేటాయించబడుతుంది. ఎకరానికి 200 మణుగుల కూరగాయలనుపండించాలని లక్ష్యం నిర్ణయించబడింది. ఈ లక్ష్యాన్ని సాధించి నట్లయితే యొకరానికి రూ. 8 వేల వరకూ రైతులకు గిట్టుబాటు అవుతుందని అంచనా

(ఎ-సి-ఎ-ఆర్-)

నగరంలో రోజుకి సగటున 7 కొత్త భవనాల నిర్మాణం

హైదరాబాదు, అక్టోబరు 26

హైదరాబాదు పురపాలక సంఘానికి 1మే 1934నుండి 27 జులై 1965 వరకు నూతనభవనాల నిర్మాణం మంజూరి కోసం మొత్తం 4,153 దరఖాస్తులువచ్చాయనినేడుపురపాలకసంఘం ప్రకటించింది. టవున్ ప్లానింగ్ శాఖవారు ఈ దరఖాస్తులన్నింటిని ఆమోదించి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు.

పైదరఖాస్తుల లెక్కన చూసుకొంటే |పతినెలా 226 భవనాల చొప్పున లేక రోజుకి 7 భవనాల చొప్పున నిర్మాణం కొనసాగింది. ఒక వేళ మంజూరుజరిగిన నిర్మాణాలలో పగమైనాపూర్తి అయినపక్షంలో రోజుకి 4 చొప్పున నగరంలో కొత్తభవనాల నిర్మాణం జరిగిందని, ఇది పమాణాల తక్కువ అభివృద్ధికాదని భావించబడుతున్నది.

ఇండొనీషియాకు చైనా పంపిన మూడవ నిరసన పత్రం

తమ వక్రపరిశ్రమ నిపుణులపై సైన్యం జరిపిన అత్యాచారాల నిరసన

హాంకాంగ్, అక్టోబరు 26

ఇండొనీషియాలో పని చేస్తున్న చైనా దేశస్థులయిన వక్రపరిశ్రమ నిపుణుల |శ్రేయస్సుకు భంగము వాటిల్లినందుకు చైనా ఇండొనీషియా |ప్రభుత్వానికి తననిరసనను తెలిపింది.

ఉభయదేశాల మధ్య జరిగిన సాంకేతిక సహకార ఒప్పందం |ప్రకారం, చైనా నిపుణులు ఇండొనీషియాలో వస్త్రాలమిల్లును నిర్మిస్తున్నారు. వీరిని సైనికులు పలుమారులు అడ్డగించి పోదాచేసేపట్లు చైనా తన నిరసనపత్రములో పేర్కొన్నది. ఈ నిరసన పత్రాన్ని ఇండొనీషియా విదేశాంగ మంత్రిత్వశాఖకు అందచేశారు.

జరిగిన అత్యాచారాలకు పశ్చాత్తాపాన్ని |ప్రకటిస్తూ, చైనా నిపుణుల పరిరక్షణకు చర్యలు తీసికోవాలని చైనా ఈ పత్రంలో కోరింది.

సెప్టెంబర్ 30వ తేదీనుంచీ జరిగిన తరువాత చైనా పంపిన నిరసన పత్రం మూడవది.

"వీరచక్ర" పతక |గహీత శ్రీపోతరాజుకు సన్మానం

తెనాలి, అక్టోబరు 26

కాశ్మీరు యుద్ధరంగంలో పాకిస్తాన్ సాబర్ జెట్ విమానాల్ని కూల్చివేసిన శ్రీ పోతురాజు తన స్వగ్రామమైన కొణాంపట్నం చేరువై వచ్చిన సందర్భములో తెనాలి డిప్యూటీ కలెక్టరు ఆఫీసువద్ద 24వ తేదీ ఉదయం శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి (తెనాలి డిప్యూటీ కలెక్టరు) గారి అధ్యక్షతను |ప్రత్యేకముగా నిర్మించబడిన వేదికవద్ద సన్మానసభ జరిగెను. ప్రారంభములో శ్రీ అత్తోట రత్నకవిగారు శ్రీ పోతరాజుగారిపై పద్యచరణములు చదివిరి. విమ్మట శ్రీ హనుమంతరెడ్డి (తెనాలి డి. యస్ పి) సన్మానపత్రం వెంకట్రావు (యం. యల్. ఎ) వెంగళ్ళ సత్యనారాయణ (యం. యల్. ఎ.) కె. రెడ్డమ్మ ఆర్. ఆంజనేయులు చైర్మెన్ కట్రావు సమర్పులేటి కృష్ణమూర్తి, టి. రామారావు వి గోపాల కృష్ణమూర్తి మున్నగు |ప్రముఖులు ప్రసంగించిన పిమ్మట శ్రీ పోతరాజుగారు తమ అనుభవాలను గూర్చి |వసగించిరి. వారికి బహూకరించబడిన రు. 50 లు యస్. డి. యఫ్‌కు యిచ్చివేసిరి. శ్రీ రెడ్డిపత్తల రామిరెడ్డిగారు సన్మానపత్రము రెడ్ |క్రాస్ తరపున సమావేశ వరద జడ్డనీ దానిని జయప్రదంగా నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెల్పిరి. శ్రీ కె. యస్. కృష్ణమూర్తిగారువందనసమర్పణగావించిరి.

పిమ్మటలాలాజపతిరాయి మెమోరియల్ క్లబ్బులో యేర్పాటు చేయబడిన సన్మానసభలో క్లబ్బు కార్యదర్శి శ్రీ పోతరాజుగారికి రు- 116లు బహూకరించిరి. శ్రీ వన్నవసేని వెంకట్రావుగారి అన్యతను జరిగిన బహిరంగసభలో శ్రీ పి. వి సుబ్బారావు, గుంటూరుజిల్లా తేనె పరిశ్రమ సంఘ కార్యదర్శి శ్రీ సి వరమయ్య గారు తెనాలి కమీషన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. జాంరావు, మోటుపల్లి బాబురావు వెంగళ్ళ సత్యనారాయణ, డా॥ కె. వీరయ్య చౌదరి శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తిగార్లు పోతురాజుగారి సేవా పరాయణతను వారి భువనవిజయమును గూర్చి ప్రసంగించిన పిమ్మట శ్రీ పోతురాజుగారు సమాధానము చెప్పిరి. పిమ్మట వారు రేపల్లెకు |ప్రయాణమైపోయిరి.

అంజలి

నేడు ఉ॥ 10-30 కు ఆట:
మహబూబ్స్:
సన్ ఆఫ్ ఇండియా
(టెక్నికలర్. సినిమాస్కోప్)
రేట్లు: 50 పైసలు, రు. 1-0, 1-40, రు. 1-80.

10 వ వారం
గోకుల్ ఆర్టు థియేటర్స్:
విశాల హృదయాలు
(తెలుగు)
తా॥ ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, నాగయ్య.
నిర్మాత: డి. కృష్ణమూర్తి
దర్శకత్వం:
బి. ఎస్. నారాయణ
శీష్‌మహల్- అమీర్‌పేట్
ఆటలు: 2-00, 5-45, 9-15
-ఈస్టిండియా రిలీజ్

8 వ సంయుక్త వారం

విజయా వారి
సి.ఐ.డి
దర్శకత్వం: పాటంక్ష
(తెలుగు)
తా॥ ఎస్. టి రామారావు జమున, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, మిక్కిలినేని, మీనాకుమారి.
సాగర్

ఖాళీ స్వాధీనంతో

పాగంజీలో; కుతీఖాన్ మసీదు ఎదుటవున్న సింగల్, డబుల్ స్టోరైడ్ ఇండ్లను ఇండస్ట్రియల్ ఏరియా వద్ద.

29-10-1965 శుక్రవారం ఉ॥ 10-0 గం॥

వేలంలో అమ్మబడును

జీవితావసరపు అన్ని సౌకర్యములు కలిగియున్న ఇంటిని ప్రదేశంలో ఎక్కువ పాటదారుపేర బహిరంగవేలంలో అమ్మబడును, వివరములకు సంప్రదించండి:-

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్-2. (ఆం. ప్ర.)
ఫోన్: 44111.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
కార్యాలయము
నికింద్రాబాద్-దివిజన్

నెం. 1818/EW7 తేది: 26-10-65

ప్రకటన

ఈకార్యాలయపు టెండర్ నోటీసు నెం. 1286/EW7 తేది 16-10-65న ప్రకటించిన ప్రకారం టెండర్లు స్వీకరించే తేదిని 18-11-65 వరకు పొడిగించబడినది, ఆ ప్రకారమే టెండర్ డాక్యుమెంట్లకు దరఖాస్తులు 11-11-65 మరియు టెండర్ డాక్యుమెంట్లు యిచ్చే తేది 16-11-65 కు పొడిగించనైనది. మిగతా నిబంధనలు, షరతులు ప్రకటించిన ప్రకారం మామూలే.

వహీద్ అహమద్
అడిషనల్ కమిషనర్ తరపున,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
నికింద్రాబాద్ డివిజన్.

దివాన్ దేవిడి వద్ద వేలం అమ్మకం

31-10-65 ఆదివారం ఉ॥ 10-0 గం॥

సాలార్జంగ్ ఎస్టేట్ రిసీవర్-కమ్-కమీషనర్ ద్వారా హైకోర్టు ఉత్తర్వు ప్రకారం మరియు నికింద్రాబాద్‌లోని మూసివేయబడిన షాపు మరియు బ్యాంకు యొక్క కొయ్య మరియు స్టీల్ ఫర్నిచర్, గ్రామఫోన్, సిద్దేశ్వర్ యొక్క పెద్ద బరన్ చేపులు, గ్రాడ్రెజ్ స్టీల్ అలమరా, ఆల్ విన్స్ స్టీల్ ఆఫీసు టేబుల్, ఆఫీసుకుర్చీలు, ఇతర కొయ్యఫర్నిచర్, శాకరీ, అలంకరణ వస్తువులు, డ్యూరీలు, అనేకరకముల గృహోపయోగకరమైన వస్తువులు, పనికివచ్చే సామగ్రి, చెక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, అనేకరకముల నిర్మాణపు వస్తువులు 30-10-65 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైద్రాబాద్-2 (ఆం. ప్ర.)
ఫోన్: 44111.

ప్రకటన

గౌరవనీయులైన డిస్ట్రిక్టు కలెక్టరుగారి కోర్టులో

NO. A. 3/11228/65 మహమ్మద్ యిస్మాయిల్ వగైరా అపెల్లంట్లు

ఎదిరి

N. శేషగిరిరావు కెస్పాండంటు N. శేషగిరిరావు వి. డబ్ల్యూ. డి. ఆఫీసరు Irrigation Department, Division NO- 2 హైదరాబాద్-(ఎం.పి.)కి తెలియచేయటమేమనగా పై అపీలు విచారణకొరకై డిస్ట్రిక్టు కలెక్టరు వరంగల్లుగారి కోర్టులో ది 30-10-65 గంటలు 10-30 కి యేర్పాటుచేయనైనది. కావున సమయానికి వచ్చి తగుచర్య తీసుకోవలెను. లేనిపక్షమున ఎవరికొరకు యెదురుచూడకుండా కేసువిచారణ- తీర్పు జరగలదు.

B. O.
ఆవంచ వేంకటరావు
అప్పెలెంట్ల తరపు అడ్వొకేటు.

29-10-65 శుక్రవారం ఉ॥ 12-30 కు

గొప్ప విడుదల

మానవజాతిలో మానవత్వపు విలువల చూపించుటే ధర్మమంటార్ పందేరం

మహత్తర సాంఘిక గాథ

ఆకాష్‌దీప్

దర్శకత్వం: ఫణి మజుందార్ | సంగీతం: చిత్రగుప్త | లిరిక్స్: మజ్రూ

తా: అశోక్‌కుమార్, నంద, ధర్మేంద్ర, నిమ్మి, అచల సచ్‌దేవ్, లోకాభోలె, మహమూద్.

దిల్‌షాద్ హైదరాబాద్ | అలంకార్ నికింద్రాబాద్ | ఆషా కాలిఖండ, హై

శుక్ర 29 నుండి అది 31 అక్టోబర్ '65 వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—దిల్‌షాద్ రిలీజ్

Edited printed and published by N. Narotham Reddy M. A for the Golkonda Publications Ltd Golkondaprinting Press: Hyderabad (A. P.)

"పాకిస్తాన్ మళ్లీ పోరు ప్రారంభిస్తే చావుదెబ్బ తింటుంది"

శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ ప్రసంగం

మద్రాసు, అక్టోబరు 26

"చైనా ప్రోద్బలంతోనూ, సహాయంతోనూ పాకిస్తాన్ భారతదేశంపై చేసిన దాడిలో ప్రాతిపదిక అంశాలు తెరమరుగు కాకూడదు. పాకిస్తాన్ జరిపిన ఈ దాడి పరమలక్ష్యం కొంత భూభాగాన్ని స్వాధీనపరుచుకోవడం కాదు. సత్యానికీ, అసత్యానికీ మధ్య ప్రపంచ స్వామ్యానికీ, నియంతృత్వానికీ, చట్టబద్ధమైన పాలనకూ, చట్టరహితమైన పాలనకూ మధ్య సంఘర్షణే ఇది", అన్నారు శేషాద్రి సమాచార రేడియో శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్. "సవాలును ఎదుర్కొండి" అనే పేరుతో మద్రాసులో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనాన్ని నిన్న ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు.

"భారతదేశం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇప్పుడు మనం అనేక కష్టాలకూ త్యాగాలకూ సిద్ధంకావాలి. ఈ క్లిష్ట పరిస్థితిలో మనం వ్యవహరించే తీరునుబట్టే మన భావిచరిత్ర ఆధారపడి వుంటుంది. నిజానికి, భారతదేశానికిది పరీక్షా సమయం. చైనా ప్రోద్బలంతోనూ, ప్రోత్సాహంతోనూ, పాకిస్తాన్ మనతో పోరాటానికి దిగింది. స్వల్ప విస్తీర్ణపు భూభాగాన్ని స్వాధీనపరుచుకునేటందుకుకాదు ఈ పోరాటం జరుగుతున్నది. ఇది ఒక దేశానికీ, మరో దేశానికీ వచ్చే సంఘర్షణవంటిది కాదు. ఈ దాడిలో మూలాంశాలు విస్తృత ప్రభావంగలవి. సత్యానికీ, అసత్యానికీ మధ్య పవిత్రత లేని ప్రజాస్వామ్యానికీ, నియంతృత్వానికీ, చట్టబద్ధమైన పాలనకూ, చట్టరహితమైన పాలనకూ మధ్య జరుగుతున్న సంఘర్షణే ఇది, దీనిని ప్రపంచం గుర్తించగలదని మన ఆశ. తన పాదేశిక సమగ్రతకు భంగం కలిగినప్పుడు ప్రతి దేశమూ, సంహించి వూరుకోలేదు. కాశ్మీర్ భారత అంతర్భాగం. కాశ్మీర్ ప్రజలు తక్కిన రాష్ట్రాల ప్రజలవలెనే భారతీయులు. పాకిస్తాన్ పాలకులు ఈ విషయాన్ని ఈపాటికి తెలుసుకునే వుంటారని మన ఆశ. పాకిస్తాన్ ఆయుధ సంపద ఇప్పుడు చితికిపోయింది. అత్యంత ఆధునికమైన వారి పాటన్ టాంకులు, కాబర్ జట్లు మట్టిలోకలిశాయి. ప్రజలమనస్థయిర్యం సన్నగిల్లిపోయింది. ఇప్పుడు వారు పగటి కలలలోనుంచి తేలుకుని వాస్తవికతను దర్శించి వుండవచ్చు. అయినా ముందేం జరుగుతుందో ఎవరికి తెలుసు? నియంతలు, అందునా ఒకసారి దెబ్బతిని నిస్పృహచెందిన నియంతలు హద్దులుమీరి ప్రవర్తిస్తారు. దేనికైనా తెగిస్తారు. మనం అప్రమత్తులమై వుండాలి. ప్రతిరోజూ, ప్రతిక్షణమూ, పాకిస్తాన్ శాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది. ఇంతకంటే పెద్ద సంఘర్షణ జరుగుతుందని వారు ప్రణాళికలు చేస్తున్నారు. మనం ఏ పరిస్థితినైనా తట్టుకునేందుకు సన్నద్ధులమై వున్నాము. వారు మళ్ళీ బలప్రయోగం చేస్తే, వారిపై మనం కావుదెబ్బతీస్తాం.

పాకిస్తాన్ ద్రోహచింతనను, దురాక్రమణను వివరిస్తుంది ప్రస్తుత ప్రదర్శనం. ద్విజాతి సిద్ధాంతాన్ని తిరస్కరించిన కాశ్మీర్ ప్రజలు మొదట్లో 1947-48 లోనూ, తరువాత ఈ ఏడాది పాకిస్తాన్ దాడిని ఎలా ప్రతిఘటించారో ఇక్కడి ఫొటోలు చూపుతున్నాయి. లాహోర్, సియాల్‌కోట రంగాలలో మన సైనికులు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాలను కూడా వీటిలో దృశ్యకావ్యాలున్నాయి. పాకిస్తాన్ సవాలును ఎదుర్కొంటూ మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలు కంకణాబద్ధులై పున్నారన్న సత్యాన్ని ఈ చిన్న ప్రదర్శనం నిరూపిస్తోంది-

మొదట్లో ఈ ప్రదర్శనం న్యూఢిల్లీలో ఏర్పాటుచేయబడింది- ఆరులక్షల మందికిపైగా ప్రజలు ఈ ప్రదర్శనాన్ని సందర్శించారు- ఈ ప్రదర్శన సందర్శంగా సయాజీరావు రూపంలో రక్షణ నిధికి 20 లక్షల రూపాయలు వచ్చిందంటే ప్రజల దృఢ సంకల్పమెట్టిదో తేటతెల్లం కాగలదు- మద్రాసులో ఈ ప్రదర్శనం జరిగిన అనంతరం బొంబాయిలోనూ, కలకత్తాలోనూ కూడా ఏర్పాటుచేస్తారు. తరువాత తక్కిన రాష్ట్ర రాజధానులలోనూ, అన్ని రాష్ట్రాలలోని ప్రధాన పట్టణాలలోనూ కూడా ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుంది.

శ్రీ రంగనాథన్ అకాల మరణం

హైదరాబాదు, అక్టో 26

బీహార్ గవర్నర్ (శ్రీ) అనంతశయనం అయ్యంగారి అల్లుడు శ్రీ ఎన్ వి రంగనాథన్ నిన్న ఇచ్చట చనిపోయారు.

వీరు వారం రోజులుగా మూత్రపిండాలవ్యాధితో బాధపడుతున్నారు.

ఈ వార్త వినగానే ప్రత్యేక విమానంలో శ్రీ అనంతశయనం అయ్యంగారు, వారి సతీమణి గతరాత్రి రాంచీ నుండి వచ్చారు.

నేటి ఉదయం దహన సంస్కారం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి ప్రభృతులంతా దీనికి హాజరయినారు.

రాష్ట్రంలో అధికాహారోత్పత్తికిగల ఆటంకాలు

రాష్ట్రప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

హైదరాబాదు, అక్టోబర్ 26

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి పత్రికా విలేకరులవారు ధాన్యసేకరణకు నిర్ణయించిన కంట్రోలుధరకు వ్యవసాయ కార్యకలాపాలకు అయ్యే ఖర్చులకు దళారీ పావత్యంలేని ఇచ్చట వెల్లడిచేశారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో వుత్పత్తి ప్రధానంకాని ధరలాదాని కూడా ఆయన అన్నారు.

మనప్రధాని 'జైజవాన్' 'జైకిసాన్' అన్నారు కాబట్టి రైతులు ప్రస్తుతపరిస్థితులను గమనించి అధికాహారోత్పత్తికి తోడ్పడాలని ఆయన కోరారు.

ధాన్యపు ధరల నిర్ణయాన్ని గురించి మాట్లాడుతూ పరిశ్రమల విషయములో ప్రదేశముల నుపరించి ధరలను నిర్ణయించు పద్ధతిప్రకారమే వ్యవసాయములోకూడా ప్రదేశము పరిస్థితులననుపరించి ధరలు నిర్ణయించాలని ఆయన అన్నారు

అధికాహారోత్పత్తినిగూర్చి ముచ్చటిస్తూ నదీకాల్వల నీటి సరఫరాగల గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు మొదలగు కోస్తా జిల్లాలలోనే 80,40 మైళ్ళ పర్యంతకాల్వల్లో మట్టి పూడుకుపోయి ఉన్నదని, ఆ పూడు తీయించుటకు తగు యంత్రసామగ్రి కేంద్రం సప్లయి చేయలేక ఉన్నదని ఆయన అన్నారు.

మరియొకవిషయము అధికాహారోత్పత్తికి ఎరువులు సప్లయి చాలదము లేదని, పంటలను క్రిమిబాధనుండి తప్పించుటకు తగుమందులు సకాలములో సప్లయికావడములేదనికూడా ఆయన అన్నారు.

దెరువులుకూడా పలుచోట్ల మరమ్మత్తులు కావాలని దీనికిగాను సాంకేతిక నిపుణులు తెలంగాణా ప్రాంతములో చాల తక్కువగా ఉన్నారని, దీని విషయమై ప్రభుత్వము తగు చర్య తీసికోవాలని ఆయన కోరారు

....

సంప్రదింపుల నిమిత్తం పాక్ హైకమీషనర్ స్వదేశానికి పిలిపింపు

కరాచి, అక్టో 26

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ అర్షద్ హుస్సేన్‌ను సంప్రదింపుల నిమిత్తం పాకిస్తాన్ ప్రభుత్వం పిలిచింది.

ఢిల్లీ, కలకత్తాలలోని తన హైకమీషన్ సిబ్బందిని దౌత్య మర్యాదలకు భిన్నముగా అవమానపరుస్తున్నటుల పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి పంపిన అభ్యర్థనలకు తగినసమాధానము తనకు లభింపలేదని తెలుపబడుతున్నది.

పదిఎకరాలలోపు భూమి ఉన్నవారినుండినిర్బంధ పొదుపు కూడదు

అధికాహారోత్పత్తికి తమ మద్దతు ఉంటుందని రైతుసంఘ నాయకుని ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 26

ప్రభుత్వ అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము బలపరచగలదని ఈ సంఘ కార్యదర్శి వై. వి. కృష్ణారావు ఇక్కడ తెలిపారు.

ఈ జాతీయ ఉద్యమాన్ని విరమించడానికి రైతుసంఘం కాలూకాలవారిగా రైతుల పదస్సుల జరుపగలదన్నారు. వ్యవసాయ కూలీలను గూడా ఈ ఉద్యమములోనికి తీసుకోవాలని వారికి ప్రోత్సాహాన్ని కలిగించేదుకు వారి కూలీరేట్ల పెంచాలని ఇండ్లస్థలాలను ఇవ్వాలని కృష్ణారావు అన్నారు.

ప్రభుత్వం అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని ఒక పార్టీ సమస్యగా తీసుకోరాదని, అందరి సహకారాన్ని సంపాదించడానికై కృషి చేయాలనిఅన్నారు. రైతులకు ఎరువులను వ్యవసాయ పరికరాలను ఇతర జీవితావసర వస్తువులను సకాలములో సరఫరయిన ధరలకు అందివ్వాలని సూచించారు.

పెద్ద భూస్వాములక్రింద విశాలమైన భూములు చాలా పడావాలో ఉన్నాయని ఇట్టి భూముల నన్నింటిని వాని యాజమాన్యాన్ని మార్చవలసిన అవసరం లేకుండానే భూములు లేని వ్యవసాయ కూలీలకు సేద్యానికయి ఇవ్వాలని వీరు కోరారు.

రైతుల నుండి నిర్బంధంగా పొదుపు చేయించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని వీరు వ్యతిరేకించారు చిన్న మొత్తాల పొదుపుద్వారా రు 12 కోట్ల ప్రోగు చేయాలని ఆర్థిక మంత్రి ఆలోచిస్తున్నటులున్నదని వ్యవచ్ఛంద సేకరణలో యెవరికీ వ్యతిరేకత ఉండదు కాని నిర్బంధంగా రైతు నుండి పొదుపు చేయించదలపడంవల్ల ఎక్కువఅసంతృప్తులు సమకూరుతాయన్నారు. అందువల్ల రైతుల సహకారమం మరియు ఉత్పత్తి పెంచేందుకు ఆశించి వ్యవసాయశాఖగంలో డబ్బు ప్రోగవడాన్ని అనుమతించాలని శ్రీ కృష్ణారావుఅభిప్రాయపడినారు ఒకవేళ ప్రభుత్వం రయితు నుండి నిర్బంధంగా పొదుపు చేయించదలుస్తే పది ఎకరాలు లేక అంతకు ఎక్కువ భూమి వున్న వారు లేక రు. 150 అంతకు మించి భూమి శిస్తు చెల్లించేవారినుండి ఇట్టిపొదుపుచేయించడం తగునన్నారు.

మైసూర్ ప్రభుత్వంవలె ఆంధ్రప్రదేశ్ గూడా సుద్యనిమేధాన్ని నడపించి తన ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు.

లెవీ నిర్ణయంరేటు సక్రమంగా లేదని విమర్శ

పంట దిగుబడిని బట్టి నిర్ణయించాలని సూచన

హైదరాబాద్, అక్టో 26

ఉత్పత్తినిబట్టి శాక ఎకరాన్ని బట్టి ధాన్యం లెవీ వసూలుకు ప్రభుత్వం నిర్ణయించడం శాస్త్రీయంగాలేదని రైతు సంఘ కార్యదర్శి వై వి కృష్ణారావు ఇక్కడ అన్నారు

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ కృష్ణారావు ప్రభుత్వము లెవీ పద్ధతిని సవరించి ఆయా ప్రాంతాల శీతోష్ణపరిస్థితులు వ్యవసాయ పద్ధతులు పంటదిగుబడిని బట్టి నిర్ణయించాలని వ్యవసాయ పద్ధతులను బట్టే శాక జిల్లాల పంటదిగుబడిలో భేదమున్న దన్నారు. అలా ధారాలు ఉన్న భూములయితే రెండు ఎకరాలలోపులేని భూములయితేనాల్గు ఎకరాలలోపువానికి ఈ నిర్బంధ ధాన్య సేకరణ వర్తించరాదని విధ్యంతోనుగోలు బాధ్యతను ఆహారకార్పొరేషన్‌కు అప్పగించాలని వీరు సూచించారు.

కర్నూలుజిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

(గోల్కొండ పత్రిక విలేఖరి)

కర్నూలు, అక్టో 26

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కర్నూలు ఎల్లాలో అక్టోబరు 30 31 తేదీలలో పర్యటిస్తారు. అక్టోబరు 30 తేదీన ఆలూరు, ఆదోనీల పట్టణాలలో పర్యటించి రాత్రికి కర్నూలు చేరుతారు.

31వతేదీన ఉదయం స్థానిక కళాశాల విద్యార్థులకు, విద్యార్థినులకు, హయ్యర్ సెకండరీ పాఠశాలల బాలబాలికలు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తారు. తర్వాతజిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తారు. తదుపరి కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

—....

ఆజంజాహి మిల్ విసరణకు ఋణము

హైదరాబాద్, అక్టో 26

ఆజంజాహి టెక్స్‌టైల్స్ మిల్లు విసరణకయి రు. 20 లక్షలఋణాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేడు మంజూరు చేసింది. ఈమిల్లులో ప్రభుత్వానికి పేళ్లు కలవు.

రాష్ట్రప్రభుత్వ శాఖల సిబ్బందిలో 10 శాతం తగ్గింపునకు నిర్ణయం

హైదరాబాద్, అక్టో 26

ప్రభుత్వవ్యయంలో పొదుపు చేయడానికై రాష్ట్ర మంత్రిమండలి ప్రభుత్వశాఖాలయాలలో పనిచేసే సిబ్బందిలో పదిశాతాన్ని తగ్గించడానికి నిర్ణయించింది.

నేడు మంత్రిమండలి ఈనిర్ణయాన్ని తీసుకున్నది.

ప్రభుత్వశాఖలలో సిబ్బంది తగ్గింపునకు ఆశాఖ మంత్రి మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించి శాఖాధిపతి లేక కార్యదర్శి ప్రతిపాదనల సిద్ధంచేస్తారు. ఈ నిర్ణయాల అమలులో పని సామర్థ్యంతగ్గకుండా చూడబడుతుంది. ఈవిధంగా మిగులు అయ్యే సిబ్బంది రేషనింగ్ తదితర పనులలో తీసుకొనబడుతారు.

వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్ స్థాపనకై వివరాల తయారు చేయడానికి మంత్రిమండలి ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేసింది, ఖాండసారి చక్కెర మిల్లుల పునర్ వ్యవస్థీకరణ విషయమై పరిశీలించుటకు మరొక కమిటీ వేయబడింది. వరంగల్ కాకినాడలలోని ప్రయివేటు వైద్యకళాశాలల ప్రభుత్వం తీసుకునే ప్రతిపాదన సమగ్రంగా పరిశీలి పబడి ఒకనిర్ణయానికి రావడమవుతుంది.

దేశరక్షణ సన్నాహాల చురుకుగా సాగించాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ ఉద్బోధ

(గోల్కొండ పత్రిక విలేఖరి)

కర్నూల్, అక్టోబర్ 26

"చైనా-పాకిస్తాన్ దేశాలనుంచి మన దేశానికి కల్గిన ప్రమాదం చిరకాలంపాటు కొనసాగే సూచనలు వున్నందున మనం అప్రమత్తతతో దేశరక్షణ సన్నాహాలను చురుకుగా సాగించవలసిన అవసరం వున్నదని" మొన్న జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. జాయర్ స్థానిక రోటరీ క్లబ్‌లో హెచ్చరించారు.

పారిశ్రామికరోటరీక్లబ్బు అధ్యక్షుడు శ్రీ చంద్రశాంత్ పాస్వాగతం తెల్పారు. స్థానిక జనరల్ ఆసుపత్రిసూపరింటెండెంటు శ్రీ చలపతిరావు నాయుడు జిల్లా కలెక్టర్ శ్రీ జాయర్‌ను సభికులకు పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ వెంకోబరావు రోటరీక్లబ్బు వ్యవహారాలను గురించి వివరించారు.

తర్వాత జిల్లా కలెక్టర్ శ్రీ జాయర్ ప్రసంగిస్తూ "పాకిస్తాన్‌దురాక్రమణ ఫలితంగా మన జిల్లాలో నూతన రైతన్యం ఆవిర్భవించినదని, ప్రజలు వ్యాపారస్థులు ప్రభుత్వాన్ని సహకరిస్తున్నారని, జాతీయ సమైక్యతను పరిరక్షించుకొని సాయుధ పాటవాన్ని పెంపొందించుకోవాలని ఇండియాపై దురాశతో ఏదేశం కన్నెత్తి చూడడానికి అవకాశం లేని విధంగా జరిపేపనం కావాలన్నారు.

శ్రీ మద్దా వందన సమర్పణము చేశారు. అనంతరం జిల్లా పౌర సంబంధాధికారి కథల చిత్ర ప్రదర్శనమును ప్రదర్శించినది.

29-10.65 శుక్రవారం 12-30 గం॥ ప్రారంభం

పానిక్! పానిక్!! పానిక్!!!

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాన్‌స్కోప్)
(O. S. S. 117)
(వయోజనులకు మాత్రమే)



తా: పైర్ ఎంజెలి, కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసెన్.

నౌరంగ్-హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

—విజయ రిలీజ్

(మొదటిపేజీ తరువాయి)

టిబెటు చైనాకు ఇప్పుడు సైనిక కేంద్రం

చైనా తనమామూలు సంప్రదాయ సిద్ధమైన విస్తరణకార్యక్రమంలో ఒక భాగంగా టిబెటును కబళించి తన సైనిక కేంద్రంగా మార్చుకుంది.

1962లోజరిగిన సంఘటనలదృష్ట్యా చైనా తన పొరుగు దేశాలను కూడా కబళించాలనే వాంఛగలదని మొదటి భాగంగా భారత్‌పై దాడి చేసిందని దలైలామా అన్నారు.

ప్రస్తుతం టిబెటులో కొనసాగుతున్నమూఢఉన్మాది జాతిమార్పిడిమొదలైనవి కొనసాగితే టిబెటు అస్తిత్వమే వుండదని ఆయన చెప్పారు.

చైనా తన కార్యక్రమం అంతర్గతముగా మొదలు పంచన్‌లామాను తనకు సుముఖంగా బాడుకోవాలని ప్రయత్నించింది. కాని కొంతకాలం తర్వాతపంచన్‌లామా వ్యతిరేకి దేనికి అతనిని అవమానపరచి అసలుమనిషినే మాయంచేశారని దలైలామా వివరించారు.

స్వతంత్ర టిబెట్‌లో ప్రజలకు కావలసిన పదుపాయాలన్ని సమకూర్చి, కాని చైనా హస్తగతమైన తరువాత అక్కడి ప్రజలకు తిండికూడా కరువైనది. రేషనింగ్‌పై జీవిస్తున్నారు. పని చేసే శ్యాంపుల్లోనే వారి జీవితము అక్కడ టిబెట్ ప్రజలు చలికి కట్టుబోలేక, పని వొత్తిడికి అలసిపోయి ఈ గల్లా చెస్తున్నారు. చివరికి వారిపై బుద్ధభగవానుడి కరుణకూడా ఉండకుండా చేశారు. కారణము అప్రజాకు బుద్ధుడినికూడా ప్రార్థించుకునేహక్కు లేదని దలైలామా టిబెట్ ప్రజల దుస్థితిని అభివర్ణించారు.

ప్రస్తుత పరిస్థితులలో మళ్ళీశాంతి సమితికి విజ్ఞప్తిద్వారానే టిబెట్ ప్రజలకు ఆశామార్గాన్ని చూపుతున్నానని, 1959, 1961లో సమితి టిబెటు పట్ల సానుభూతి పూర్వకముగా తీర్మానాలు చేసిందని, ప్రపంచ ప్రజలు, శాంతి కాముకములైన ప్రపంచదేశాలు టిబెటు సైనిక-రాజకీయ సమస్యను ఆలోచించి చైనా దురాక్రమణవల్ల టిబెటు ఎలా చితికి పోయిందో గ్రహిస్తారని దలైలామా ఆశించారు.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నిర్ణీతఫారములపై సీలువేయబడిన టెండర్లు పర్సంటేజి పద్ధతిన- ఈదిగువ పనినిమిత్తం 1965 సంవత్సరం 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరింపబడుతాయి:

పని వివరం	ఖర్చు అంచనా	కట్టవలసిన డిపాజిట్ సెక్యూరిటీ ఎర్నెస్టు డిపాజిట్	మొత్తం డిపాజిట్	పని పూర్తి చేయవలసిన కాలం
మౌలాలి-మల్కాజిగిరిల మధ్య కొత్త ట్రాన్సిట్ యార్డు ఏర్పాటువని సందర్శంగానీటిసప్లయి, డ్రైయినేజి సౌకర్యాల కల్పన.	రు. 2,25,000	రు. 1125/-	రు. 4500/-	రు. 5625	8 నెలలు

ఇతర వివరాలు 2 రూపాయలు విలువ చెల్లించగాలభించే బుకులు ఫారాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ "కన్‌స్ట్రక్షన్," సెంట్రల్ రైల్వే, నికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

పాయెగా ఖుర్షీద్‌జా ఆస్తుల వేలం అమ్మకం

సి. ఎస్. నెం: 14 ఆఫ్ 1958 లో

కమీషనర్ ద్వారా హైకోర్టు ఉత్తర్వు ప్రకారం
దిల్దారున్నిసా! ఎర్లెస్: హిమాయత్‌నవాజ్‌జంగ్
తదితరులు

28-10-65 గురువారం (రేపే) అమ్మకం

(1) పాగంజీలో కటోరవాజీ వద్ద ఇంటి నెం: C. 8. 1040 వస్త్రనిర్మాణం గలది. ఉ॥ 10-0 గం॥
(2) పాగంజీలో దేవన్‌ఖానాపేర ఇంటి నెం: C-9-1040 వస్త్రనిర్మాణం గలది. ఉ॥ 10-30 గం.
(3) పాగంజీలో ఒక హాలు మరియు మేకిలోగల స్థలంప్లాటు ఉ॥ 11-0 గ
(4) పాగంజీలో మదర్సే నిజామియా ఎదుట, రెండు చిన్నగదులు ఉ॥ 11-30 గం॥
(5) దూద్‌బౌలి మిన్టర్ జాన్‌రోడ్‌లో ఇష్రత్ మహాల్‌కు అనుకొని యున్న స్థలపు 8 ప్లాట్లు మ॥ 12-0 గం॥

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్- 2 (ఆం. ప్ర.)
ఫోన్: 44111

29-10-65 శుక్రవారం ఉ॥ 11-30కు

గొప్ప విడుదల

ఇంతకూ దాగిఉన్న అసలు రహస్య మేమిటి?.....
ఒక దొంగలముఠా నాయకురాలు పరువుప్రతిష్ఠలు గల
ఒక లాయరు ఇల్లాలు కావడం సాధ్యమేనా?.....
మనసులను వివశంచేయగల అద్భుతరసమయ సాంఘిక కుటుంబగాథ

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు *

(కొంతభాగం రంగుల్లో)

దర్శకత్వం: ఎ. సంజీవ్‌రావు | సంగీతం: కె. వి. మహాదేవన్ | పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

తా॥ కె. బాలేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వాసంతి, నిర్మల.

కమల్-హైదరాబాద్ | రాజేశ్వర్-నికింద్రాబాద్

29 అక్టోబర్ నుండి 31 తేది వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 6-00, 9-30

మరియు శ్రీ నివాస్—వరంగల్

కమనీయమైన ఈ చిత్రం గీతాలను వివిధ భారతిలో వినండి

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్